Regd No. N. 45 / M. 3813

విడిపత్రిక ౦-౧-౨

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము ౧౬ ● హైదరాబాదు దక్కన్ [illegible] చిత్రభాను ఆషాఢ శు॥ ౧౦ (౧౬-౧౦-౧౩౫౨ఫ.) గురువారము ● సంచిక ౫౩

సైబీరియాపై యాత్రకు జపాను సన్నాహములు

రష్యాలో యింకను ఆందోళనకరస్థితి

[illegible] విధకేంద్రములనుండి వెడలిన యుద్ధవార్తలిక్కడ తెలుపబడుచున్నవి—

బర్మా

బర్మాపై బ్రిటిషు విమానాలు [illegible]

చైనా

[illegible]

ఆస్ట్రేలియా

[illegible]

ఈజిప్టు

[illegible]

ఇతర మధ్యప్రాచ్య విశేషాలు

[illegible]

రష్యా

[illegible]

జూలై ౧౫వ తేది నాటి యుద్ధవార్తలు

[illegible]

సైబీరియాపై జపాను సన్నాహాలు

[illegible]

ఒక యాంధ్ర ప్రముఖుడు

(గతసంచిక తరువాయి)

(పెండ్యాల వేంకటసుబ్రహ్మణ్య శాస్త్రిగారు)

సాంఘికసేవ-రాజకీయపరిశ్రమాంశములు

దుగ్గిరాల వేంకటసూర్యప్రకాశరావుగారు గవర్నమెంటు ఉద్యోగిగనుండినను దేశీయ మహాసభ (కాంగ్రెసు)యందు దత్యంతాభిమానము కలవారై ఉద్యోగము చేయుకాలమునందు కాంగ్రెసుతో పాటు చేయబడుచుండిన దేశీయసంఘ సంస్కరణసభలకు గోదావరిమండల సంఘసంస్కరణసభాపక్షమున నాయా ప్రదేశములకేగుచు కాంగ్రెసుమహాసభలకు ప్రేక్షకులుగాకేగి సభావిషయములను ఆకళింపు చేసుకొనుచుండిరి- దేశీయసంఘసంస్కరణమహాసభాపక్షమున నొకప్పుడు బొంబాయిలో బరోడామహారాజావారి సహపంక్తి విందుకూడ నిర్వహించినది.

హిందువులు తమసాంప్రదాయముల నెరుగక యన్యమతస్థులయుపదేశములచే నాకృష్టులై భ్రష్టులగుచుండుటజూచియే శ్రీ రాజారామమోహనరాయలు నూరేండ్లకుపూర్వము బ్రహ్మసమాజమతమును స్థాపించియున్నారు- అది ౧౮౭౦ సంవత్సరప్రాంతమున మన యాంధ్రదేశమున పండిత శివనాథశాస్త్రిగారిద్వారా వ్యాప్తినొందినది-దానికి సంబంధించి యోగ్యతగా ఉద్యోగమునంగ్రహించిన ప్రకాశరావుగారును మరికొందరు విద్యావంతులును నిరువదియైదు సంవత్సరములక్రితమున కాకినాడలో ప్రార్థనాసమాజమును నెలకొల్పిరి-ప్రార్థనాసమాజమనగా, ముక్తిమార్గమునకొని దేవుని ప్రార్థించుటయు, కీర్తనలు పాడుటమాత్రమే కాదు. సభ్యులు కాముకులై ప్రజలయొక్కయాంతరంగిక బాహ్యదోషములతొలగింప నుద్యుక్తులు కావలెనుగదా! కాకినాడప్రార్థనాసమాజమువారట్టి ప్రయత్నములకు కడంగి చాలవరకు సఫలమనోరథులైరి.

జనులనుపాడుచేయునవి ముఖ్యముగ రెండు. (౧) త్రాగుడు (౨) వేశ్యాలోలత్వము- కాకినాడసమాజమువారు మద్యపాననిషేధమునకై పెక్కు ఉపన్యాసములచేతను, కరపత్రములచేతను బహు ప్రచారమొనర్చిరి-అందుప్రకాశరావుగారి యుపన్యాసములు నాటికాలమున తెలుగునందుపన్యసించుట అలవాటులేదనియు తప్పుగాయెంచియు రోజులో నాలుగుచిలుకపలుకులపలికెడియాంగ్లభాషాకోవిదుల యుపన్యాసములవంటివిగాక, పండితపామర జనాకర్షకములైయుండెడివి-ప్రకాశరావుగారు ఉద్యోగవిరతినొందిన పిమ్మట గూడ గోదావరిడిస్ట్రిక్టుబోర్డు సభ్యులుగ, తరువాత జిల్లామునిసిపల్ బోర్డులలో సభ్యులుగనుండుటచే నైసంఘములద్వారా గవర్నమెంటు వారిదృష్టికి దెచ్చి జిల్లాలో సంతలు, తీర్థములు, విశేషోత్సవములు, పండుగపర్వదినములు జరుగు కాలములో మద్యవిక్రయము చేయరాదను నిషేధాజ్ఞను గవర్నమెంటు చేయునట్లుచేసిరి- హిందూదేశమునందు నల్లమందు (అభిని) తినుటలో నగ్రస్థానమువహించినది బారిసాల్ (బెంగాల్) (౨) గోదావరిజిల్లా ప్రసిద్ధినొందియున్నది. అమితముగ నీ నల్లమందుభక్షణకు కారణమేమనిచెరసిన ప్రమాణవంటివారిదృష్టిని, దానితోపాటు గవర్నమెంటువారిదృష్టిని గూడ నాకర్షించుటచే గోదావరిజిల్లాలో నైవిషయమై విచారించుటకు గవర్నమెంటువారొక కమిషను నేర్పరచిరి. అందు ప్రకాశరావుగారిని అనధికారసభ్యునిగా గవర్నమెంటువారుచేసిరి- కమిటీవారు పెక్కుచోట్లు విచారించి యొద్దియో విచారణాంశములను గవర్నమెంటునకు వ్రాసిరిగాని, దానిపనితనమింతవరకు బయటపడలేదు- ఇట్లు గవర్నమెంటు చేయుట కొన్ని దినములకు మరుగుపడుట మామూలే-

వితంతూద్వాహ ప్రోత్సాహము

ఆంధ్రదేశమున వీరేశలింగము పంతులుగారు చేయించు వితంతూద్వాహములకు ప్రకాశరావుగారు ప్రోత్సాహకులై సనాతనధర్మిష్ఠులను కొనువారు పెట్టు నానాబాధలకు లోనగుచు పెక్కువితంతూద్వాహములను తమశక్తికొలది యొంటిచేతినోడ్చి నడిపించిరి. యాదరింపుమ వారి బిడ్డలచదువులు మొదలగువానికిన్యాయస్థాపరహస్తములతో ద్రవ్యసహాయ మొనర్చుచుండిరి- తాము విస్తారసంపదయుండకుండినను, పెద్దజీతము కలవారుకాకున్నను పై సంస్కారసంబంధములకేగాక, బీద విద్యార్థులకు, అపదయందున్న మిత్రులకుగూడనిశ్చయముగ ద్రవ్యసహాయముకంటె నెక్కువగానే చేయుచుండుట పెక్కుసారు లెరిగియున్నారు.

వివాహోద్యుక్తవకార్యములందు భోగముమేళము లుంచుట ఘనకార్యముగా గొందరెంచియుండిరి. యీలేఖకుడునకాకును వేశ్యలపాలబడి పెక్కుండు భ్రష్టులగుటజూచి రావుబహదూరు వీరేశలింగముపంతులుగారు వేశ్యావిసర్జన వ్యాసములు, ప్రహసనములు వివేకవర్ధనిపత్రికలో వ్రాసేవారు. సర్ ఆర్ వేంకటరత్నము నాయుడుగారు కాకినాడ కాలేజీప్రిన్సిపల్‌గావచ్చి యాంగ్లమునయైవిషయమునగూర్చి యుపన్యాసములు నిచ్చుటయు ప్రకాశరావుగారు కాకినాడకాలేజీకొన్నిఏండ్లు గానున్నప్పుడొకానొకకాలమునందు విద్యార్థులతో సంబంధము హెచ్చుటచేతను వేంకటరత్నము నాయుడుగారియుపన్యాసములతోడ్పు ప్రకాశరావుగారి యాంధ్రోపన్యాసములుగూడ విద్యార్థులకాకర్షణీయమైయొదవి, విద్యార్థులయొక్కయు విద్యాధికులయొక్కయు మనస్సులందునాటుకొని పెక్కండ్రు వేశ్యాభోగములను భోగమునకపథము అనుపద్ధతిని విడిచిపెట్టునట్లు చేయుటకు కారణమైనది- మరియువారిజనోద్ధరణము ఆదిహిందూవిద్యాభివృద్ధి మద్యపానవర్జనము పతితోద్ధరణాంశముల సంఘసంస్కరణ విషయములలో ప్రకాశరావుగారు చాలపాటుపడిరి.

రాజకీయాంశములు

ఏయంశమైనను రాజ్యాంగముతో మిక్కిలి సంబంధముకలిగియుండునుగదా! అందుకర్షకులకు సంబంధించినవానివల్లనే దేశప్రజా గోడులయుండుటస్ఫష్టము. ప్రభుత్వము నిశ్చితముగానిదినది భూమిపైపన్ను అనువిధించుటచేత దారిద్ర్యహేతువుగా వార్షికశిస్తులు చెప్పుదురు. మద్రాసు రాష్ట్రము నరిసెటిల్‌మెంటు ముప్పదేండ్లకొకసారి భూమిపన్ను హెచ్చుచేయుట ప్రజాందోళనమునకుహేతువగుచున్నది- దీనిపై ప్రకాశరావుగారు ఉద్యోగమువదలిన తరువాత గోదావరిజిల్లా సబ్బుపుకార్యదర్శియై చేసిన యాందోళనమింతింతకాదు. కరపత్రములు పెట్టి, కరపత్రికలు కొన్ని వేస్తూవుండును- గవర్నరుగారికిచేసిన విన్నపములందు పెక్కుదేశము-నీటితీర్వాయిత్తగ్గింపుడని డి-పి-ఢిల్లీయు, వారిలంచాలను గ్రామముల పదుగురిభూముల కుపోషకద్రవ్యములేవని మైనర్ ఇరిగేషను నురుయుత్తులవరిగాలేవని లోకల్ శిస్తు హెచ్చుచేయరాదని, తూరలతిప్పలు కాగులేవని ఏకీభావంతలాది విషయములగూర్చి చర్చించుచుండిరి. చర్చించుచున్నారు- శిస్తీవ్యాసము ప్రాయుకాలమునకు కౌలుకెగమా గాపండించుటకు వీలైనభూస్వామ్యప్రతినిధులేకలవని అగ్రికల్చరల్ డిపార్టుమెంటు వారితో జేయుసత్తర ప్రత్యుత్తరాలు 3-4-5 ఆంధ్రపత్రికలో వెలువడినవి- రైతులకైయిట్లు పాటుపడుట పెన్షను పుచ్చుకొనినతరువాతనే కాదు. ఉద్యోగకాలమునను ౧౮౯౬ మొదలు ౧౮౯౮ వరకు గోదావరిజిల్లా రవెన్యూబోర్డులో విషయకాందోళనమున అనరబుల్ గంజాం వెంకటరత్నంగారు కృత్తివెంటి పేరాజుగారు నేపథ్యముగుండినైతే గవర్నమెంటు వారలాండింగార్డర్లయందు యీయమున తెప్పించియు కలెక్టర్ల యభిప్రాయములు తెప్పించియు, పెక్కుదేశముతో ద్వదుచుండిరి- ఇట్టికలెక్టరాఫీసును కాకినాడనుండి రాజమండ్రికిమార్చు దలంపదానికి వ్యతిరేకముగానైన యాందోళనమునందును గవర్నమెంటువారియభిప్రాయమును మార్చుటకై పెక్కుయుక్తులతో జిల్లాసంఘమువారి కిటోద్పడి సఫలమనోరథులైరి- ఇందొకయంశమునపార్ల మెంటునకు సంబంధించిన రాయికక్కిటి తోలుండవలసినగూడ నుత్తరప్రత్యుత్తరాలు జరిపి కలెక్టరుకచేరి రాజమండ్రికిపోకుండజేయుటకు పాటుపడిరి- దొరతనమువారు ఇప్పటికినట్టిచేండ్లకుపూర్వమునందుండేను పటాలములలో చేర్చుటకు నుటేక్షిపడవలెండిరి- ఇందులకు కారణమేమనగా ౧౮౫౭ సంవత్సరమునజరిగిన బర్మాయుద్ధమునందు ధీరానపట్టుకొనుసందర్భమున ఆంధ్రులిరువురు మెంటు సెనుకుపక్కలులను చూపుటయే. దరిమిలా మెంటునందు చేవా ప్రమిక గలయాంధ్రులుండిరి. కాని వారెవరు? మాలలు, మాదిగలు రజకులు మొదలగుసాదీపజాతులవారే- పౌరుషమునను ఆంధ్రులను చేరనిక్కకున్నవారు క్షత్రియులు, రెడ్లు, వెలమలు, కమ్మలు, కాపులు, కొన్నిచోట్ల బ్రాహ్మణులును నైయుండిరి- ఈ విషయమునుగుర్తించి ప్రకాశరావుగారు దొరతనమువారితో వాదించుచు వైనిక దళములలో నీపటాలములలో జేర్చుకొనవని యాందోళనము చేయుచుండుటయే గాక ౧౯౧౪ సంవత్సరమున పాట్నాలో మహమ్మదాలీగారి యాధ్యక్షతనుజరిగిన కాంగ్రెసునందును ౧౯౧౫ సంవత్సరమున మద్రాసునందుజరిగిన కాంగ్రెసునందును మహోపన్యాసములనొసగి- పాట్నాకాంగ్రెసునందలి యుపన్యాసానంతరము ప్రకాశరావుగారిని స్థాటుఫోరమునకలిసినప్పుడు అభినవ ద్రోణాచార్యునివలె మన్నారనిరట!

ఇంకొక విశేషము

౧౯౦౮ సంవత్సరము గవర్నమెంటువారు శిస్తులకు దత్తతాధికారముంచవచ్చునా యందురా? అనుటాంశముకుగూర్చిప్రజాభిప్రాయము గనుగొనవలయునని జిల్లాలో కలెక్టర్లకు వ్రాయగా కలెక్టరు డివిజనల్ ఆఫీసర్లకు కాలేజిప్రిన్సిపలులకు వ్రాసి సంగతులచెలిసికొనుచుండిరి- కాకినాడకలెక్టరు ప్రకాశరావుగారి ప్రజ్ఞావిశేషములు తెలుసుటచే వారినిగూడనడిగెను-ప్రకాశరావుగారు తనఅభిప్రాయమునివర్తమునం తెలిపిరి తాంశముల బ్రాతపూర్వకముగ వ్రాసెనట! కాని ప్రకాశరావుగారిపై యధికారియగు డిప్యూటీకలెక్టరు నేను పెంకి రూలింగుగూడనడుగక యుండ నాకిందనుండి హెడ్‌క్లార్కుమెంటు రూలింగునెరిగి నిట్టి యభిప్రాయము నిచ్చుటకునుగుట తనకునామోషీయని కొరతపెట్టుకొనెనట! మరియొకప్పుడు కలెక్టరునేదియో మహావ్యాంశముల జెలిసికొనవలసి కాకినాడ కాలేజిప్రిన్సిపల్‌గారినడుగగా ప్రిన్సిపల్‌అగు సర్-ఆర్-వేంకటరత్నము నాయుడుగారు తమకుజెలిసినదని చెప్పి తక్కినవి మీ హెడ్‌క్లార్కు మెంటు ప్రకాశరావుగారినడుగుమనిరట! ఇట్లొకటిరెండు సారులైనతరువాత కలెక్టరు ఆ హెడ్‌క్లార్కుమెంటునకట్టి పరిజ్ఞానమెట్లుకలిగెనోయని యాశ్చర్యపడెనట! ప్రకాశరావుగారికట్టిపరిజ్ఞానము వివిధములగుకలెక్టరాఫీసులందలి రైతులభిప్రాయములచదువుటచేతనేయని యాయనచెప్పెదరు-

౧౦ యేండ్లకుపూర్వము కొకరాత్రి జారిపడి భుజముచిట్లిపోయినది-అర్ధరాత్రమున మెలకువగల్గి కాగితాలచదువుచుండిరి యెడమువెదకింపగా ఆవలదగ్గర ప్రకాశరావుగారుకూర్చుండి వ్రాయుచుధ్వని యొదవునది-ఇదేమండి! అర్ధరాత్రమున నిద్రమాని వ్రాయుచున్నారనిన దుకగా రేపటికిస్తేస్తగ్గబోర్డుమీటింగునియు దానికిసంబంధించినయంశములను వ్రాయుచుంటిననియు చెప్పి నాకాశ్చర్యముగొల్పిరి-అనగా ఎనుబదిరుపదిగల వయస్సునందునువారు ఇట్టిసేవలబోర్డునందెన్నికొనబడిన యాధ్యక్షులై రైతులకై రాత్రియందుకనుగలనా పాటుపడుటయింతకాదా! ఇప్పుడుమహాకోలనాడటి సెంట్రల్ బ్యాంకునకు డైరెక్టరుగాను, డిస్ట్రిక్టు అసోసియేషనునకు సెక్రటరీగాను క్షేత్రాభిరామముగా పాదార్థముతో పనిచేయుచున్నారు- గోదావరిమండలమునందలి పల్లెసంస్థలన్నిటికినించుమించుగ వారిసంబంధముకలుగనిమండదు- రావుబహదూర్ వీరేశలింగముపంతులుగారిచే స్థాపింపబడినహితకారిణీసమాజమునకు విశేషధనదాతలుకానుండినను తమలైఫ్‌ఇన్సూరెన్సుతంద మూడువేలరూప్యములనిచ్చియున్నారు-

ఇంకను వీరుకీంచకమునకులోయి బొద్దగురవృద్ధులసహాయములైనగల యపోహాదోళించుట చేదలగు విరంకుశులకు గవర్నమెంటునుండి స్వాతంత్ర్యపు నిచ్చుంచుట మొదలగునవెన్ని రామాపోహాశివభారతమంత గ్రంథముగునుగాక క్రమమువిస్తరభీతిచేవ్యాసమునుముగించుచున్నాను, కొని యిక్కిందిరెండుదిన్నయంశములుమాత్రము క్రమముపడలేను-

ప్రకాశరావుగారికి లక్ష్మీదేవమ్మాజాగారులను ౧౮౮౦ సంవత్సరమునుగల పోదరులుకలరు. వారు సువిద్యావంతులై గవర్నమెంటుఉద్యోగమును ఇచ్ఛాపూర్వకముగవిడిచి, అత్యంతభ్రాతృభక్తి, దేశభక్తి కలిగియున్నవారికి చేదోడువాదోడునగు చుండిరియు సహాయపడుచుండిరనియు, ఈఇద్దరిలో పెద్దవారలైనప్పుడు వారు రామలక్ష్మణులవలెగాన్పింతురనియు చెప్పవలసియుండుట తెలిదటి వివరించవలెనగా, మొన్నటిమద్రాసుకాంగ్రెసు దినములో నిరాహారులు కాకినాడపైబాంబులుబడి నను ఇతరులవలెభీతిచే పలాయితులుగాక పదుగురునుమతులతో బిడ్డలతోగూడిన యీయిరువురు సోదరులును కాకినాడనువిడువకయుని ధైర్యముతో నివసించుటయున్నైయున్నది-

ప్రకాశరావుగారిమందలమేదకు సాయంగా జిల్లాయందలి రైతుసంఘము ది ౨౫-౧-౧౯౪౨ తేదీని ప్రసిద్ధరైతునాయకుడు ప్రపతినుబ్బారావు పంతులుగారియధ్యక్షతను కాకినాడ పురమందిరమున గొప్పసభచేసి ప్రకాశరావుగారి చిత్రపటమును, జిల్లాసంఘభవనమునసెలకొల్పి గౌరవించిరి- వీరి తోధికాయురారోగ్యైశ్వర్యదేశభక్తులతో విరాజిల్లుదురుగాక.

భారతీయ సమస్యా పరిష్కారానికై చైనా ఆదుర్దా

భారతీయసమస్యను తృప్తిగా పరిష్కరించుటకై మిత్రమండలిలోని రాజ్యాల సహాయమును పొందవలెనని 'చైనాటైమ్సు' అనుపత్రికయొక్క జాతీయాంగానరాతేదీనాటి సంపాదకీయములో సూచిక వెలిబుచ్చినది-బ్రిటనుతనవిధానమును మార్చుకోవలెనని బ్రిటనుకు సహాయమిచ్చుటకును భారతదేశము తన నిర్ణయమును మార్చుకోవలెనని అదేశానికి సలహాయిచ్చుటకును మిత్రమండలి రాజ్యాలలోనిశక్కినరాజ్యాలవిధియే గాక హక్కుకూడా ఉన్నది- ఈమిత్రరాజ్యాలు భారతీయసమస్య న్యాయముగాపరిష్కరించబడునట్లు చూడవలెను. బ్రిటను భారతదేశము మిత్రరాజ్యాలయందు విశ్వాసముంచిమిత్రరాజ్యాలన్నిటికిని సమానమైనరీతియనుసిద్ధించుటకై తృప్తికరపరిష్కారము జరుగునట్లు చూడవలెను.

ఆంధ్ర బాలసంఘము

(స్వ-వి) మహబూబునగరు ౧౮-౭-౪౨

మొన్న శుక్రవారము ౧౦-౮ సాయంత్రము లాలమంజిల్ "ఆంధ్ర బాల సంఘసమావేశము" శ్రీయుత, సురవరము ప్రతాపరెడ్డి (అంధ్రాభ్యుదయాక్ష్యాన్ని) గారి అధ్యక్షతక్రింద జరిగెను- ప్రార్థనానంతరము సంఘ కార్యదర్శి సుసు రామచంద్రారెడ్డి గతసమావేశ నివేదికను చదివి వినిపించిరి- "ముక్తి సాధనకు బ్రహ్మచర్యాశ్రమమా లేక గృహస్థాశ్రమమా" యను వ్యాసమును గూర్చి చర్చజరిగెను-సంఘసభ్యులేకాక ఇతరగోరకసియులుకూడ తమయభిప్రాయములను తెలిపిరి-మనకు అధ్యక్షులవారు ఇరుపక్షముల వాదములనుక్తి నిశోధించినవారేయని ఉదాహరణపూర్వకముగా తెలిపిరి-ప్రతిమానవుడు ఏసాక్షరయైతే అతడు బ్రహ్మచర్యాశ్రమమునవలంబించి గృహస్థాశ్రమములోనే అతిథిసేవ, దీనసాధకుడైనపోవలెనని తెలియజేసిరి-

మరియు విద్యార్థులకు సమానిమ్మయు హిందూమతమున్నదియు ఆతతీరమువేక అందరకు విలీన స్వాతంత్ర్యమునకై పాటుపడు టవసరము-విద్యార్థులందరు పోరాడుటకు తప్పక సంఘములో చేరవలెను- కార్యదర్శి సభకు ముక్తి గృహస్థాశ్రమమే యనసరమని తీర్మానము జరిగెను- కార్యదర్శిగారి కృతజ్ఞతానంతరము సభముగిసెను-

దొంగతనము

గతగురువారంనాటిరాత్రి ౧౦-౧-౫౦ కరాను స్వామిఅయ్యరు గారింటిలో దొంగతనము జరిగెను-ఇల్లువిడిచినాడు పోలీసు గారింటిలో మనసుగా లేదన్నది- మెడభటఇంటిలోనుండు దొంగలు ఒకబడి అయ్యరు భార్య కర్మయున సున్న చంద్రహారమునుగుంజ సాగించిరి-అమె అల్లరిచేసినంతలో అయ్యరు లేచి వారిని కొట్టబోగా వారు-అంతలో తెలిసి సిద్ధపట్టుకొనిరి- మూడ వహరులాదీతో ఖాదను- అతనిపన్ను పడబ్బునిరి కర్మయుపవించెను-ఇంతలో తెలిసి భార్యవారికి చంద్రహారము ఒకచేతిలో ఉంగారు గాజు బిడ్డలు- అయాసమునకో తేలియ్యరు "ఓడిపోయినా- ఇప్పుడు బెంకారిమిలను ఇంటికిట్టు అప్పుడు కాకట్టు ఇక్కడ-వారు మనుమలకు ఒక పోలీసు పీటీవాలు స్వయముగా తర్వాతమరి కొందరువచ్చిరి- ఇప్పుడు దొంగలుందరనే భావముతో పోలీసు వారినకటుకొనిరి-

అదేరాత్రి ఆయ్యరుగారి సాధు సాహుశెట్టి అదిబ్బ పట్టుకొనుచుకొని పట్టికట్టి కొన్నిస్వప్న నవారులాలితో, కత్తులతో, సెర్చిలైటుతో వచ్చియుండిరి-హిందూ ముస్లింలలోనుండి ఉద్ధు మాట లాడుచుండిరట-వారిపెద్ద పోలీసు దొరకలేదు- ఒక అయ్యర గారి సామాన్య పోయినవుంటుంది.

శుద్ధిసంస్కారము

బాలాయ్యగారు ఆర్యసమాజ కార్యదర్శి యొక్క పత్రముద్వారా తెలియుట ఏమన ౧౨-౮-౪౨ తేదిసాయంత్రి ౧౦-౬ లకు ఒక చుకశీని శుద్ధిచేసిరి-అమెవయస్సు ౧౨ సంవత్సరము లు ఆమె పేరుట రామలక్ష్మమ్మతర్వాత సలీమా బీ అయియుండెను- ఇప్పుడు శుద్ధిచేసిసత్యవతి యను నామమిచ్చిరి- ఈయనకటితూనదభక్తిదేడే.

రైల్వేబను స్టేజి ఏర్పాటులేదు

(ఓ-వి-) చిన్నబావంపేట ౧౭-౧౦-౧౩౫౧ ఫ-

హైదరాగాదు మహబూబునగరంనుండి కొత్తకోట మీదుగా పోవు రైల్వేబసువారిలో యున్న చిన్నగ్రామము జనసంఖ్య కనీసము (౧౫౦౦) యుండును-కొత్తకోట మెయిన్ రోడ్డు గ్రామములో రైల్వేబసుస్టేజి ఏర్పాటులేదు-ప్రయాణీకులు బస్సును నిలబెట్టిన అందిన అప్పుడు బస్సుకండక్టర్లు వారిని వచ్చినవని బెట్టుదురు. వారియిష్టము లేనియెడల నిలబెట్టక పోవుచుందురు. ఇట్టిపరిస్థితులు జరుగుటవలన ప్రయాణీకులు కష్టము అనుభవించుచున్నారు-కనుక రైల్వేబస్సు పైఅధికారులు ప్రయాణీకులకు ఇబ్బందులుగలుగనీయక రైల్వేబసుస్టేజి ఏర్పాటు చేయుదురని కోరుచున్నారు-

---

ఆంధ్ర సంస్కృతి

(ఒ-వి-) మహబూబునగరు, ౧౮-౩-౪౨

స్థానిక ఆంధ్రబాలసంఘమువారిచే ప్రకటింపబడుచున్న ఆంధ్రసంస్కృతి అను లిఖితమాసపత్రిక కొన్నికారణములచే ఆగియుండెను- అట్టిదానిని శ్రీయుత వి-చన్న కేశవులుగారి సంపాదకత్వంతో తీయుచున్నారు-

---

రోగులకు సౌకర్యము

ఎక్సురేతీసికొనుటకు దీర్ఘ అంద మెంతోకాలము లకు, స్త్రీలకు బాలురకు పురుషులకువచ్చెడి అన్ని వ్యాధులను అతివిపులతో వ్యాంటేకుచిర్చిపంపబడును-ఇచ్చటికివచ్చెడివారికి సర్వవిధసౌకర్యములుఏర్పాటుచేయబడును-

డాక్టర్ రత్నంఅయిడునవస్సు, మెడికల్ హాల్ ౬-౬-౮-౮-మలకపేట హైద్రాబాదు-దక్కను

మద్యపాన నిషేధ ప్రచారము

(స్వ. వి.) పెద్దమూల్ (గుల్బర్గాజిల్లా) ౧-౯-౧౦-౧౩౫౧ఫ-

ఇక్కడను, యిరుగుపొరుగు గ్రామాలలోను ఖాదీయుంకార్యక్రమం ఏర్పాటుకాలేదు- ఇక్కడికి కొందరు మద్యపానము గాను గామంగళను-మద్యపాననిషేధసంఘమునుండి శ్రీసర్వీ మాణిక్యరావుగారు/వచ్చి వీరిమాద్వారా వారికి మద్యపానంవల్ల కలిగేనష్టములుచూపించి తోధరేనిపెదలిపోయిరి- ఈగ్రామములో ప్రభుత్వం వారువారసహాయముపై చేయబడినదు,గ్రామపులు శ్రద్ధచేసినందున ఇటీవల్లోలాలనందున ఒకదెబ్బనే యనగలరని తెలియుచున్నది-

తాండూరున ౧-౫ మైళ్ళదూరమైన చంపడంత అనుగ్రామం సరపుభాగమునచేరినదగలదు- యిట్టి గ్రామములో భోజనకషంకర్యములు కర్తనిమిత్తము యుదొంగలుపడి భార్యపైనున్న నగలుగ౧౦౦ రూపాయిలు దలగలిని జనవారించుకుపోయినారు-ఎంతఅల్లరిచేసిన గ్రామంవారు సహాయపడలేదు-రెండుమాసములకొకవచ్చేను. పోలీసువారువిదిరి దూఅను వెదకుచున్నారు-ఇకాడాజాబు (తాలూకా) గ్రామాదిగా ఇక్కడికియదర్భగాలరావుసాహెబుమాచ్చా లరామన్న గారికి కట్టబడినది-దీనివారలకు యుక్తదులకుచాలాఅనుకూలంగాయున్నది-కొనిస్వా నద్రగదిపాఠుభాగాలయేర్పాటు అకశ్యం కావలసి యున్నది:

అందరికి స్వాతంత్ర్యమే కాంగ్రెసుకోరిక

మౌలానాఆజాదుగారి వివరణ

ప్రజాస్వామిక రాజ్యాలకు సామర్థ్య బ్రిటనకు ప్రస్తుతంయుద్ధసమయములో చిక్కు పెట్టకపోవుట,ఆహేతువు రాష్ట్రమున్నవారిహెచ్చరికపోవుట:కలమూ,కాంగ్రెసు అభ్యాపడినవిధానమునకేకాంగ్రెసువారువరించుచున్నదనిమౌలానా ఆజాద్ గారుయాశికాబే డ్ప్రెసిడెంటునమైనాగారు తెలియజెప్పినారు-

కాంగ్రెసు రాజ్యాధికారములకొరకే కావలె ననుటలేదు అందరికొరకావలెననుచున్నది వాస్తవమైనరాజ్యాధికారమును కాంగ్రెసుకు యిచ్చినకష్టములలో చిక్కునపడి ఆబాధిని కంటగ్రోసుటకును,వారికిదానిలోభాగము పెట్టుటకును అదితప్పకప్రయత్నించును-

బ్రిటిషువారు ముస్లింలీగుకు గాని మరిఏదైనఇతర పక్షమునకు గాని రాజ్యాధికారమును యిచ్చిననకున కాంగ్రెసుకుఅభ్యంతరములేదు. కాంగ్రెసుకోరుచున్నది-దేశానికివాస్తవస్వాతంత్ర్యము తియవలెననియే ఏపార్టీకిరాజ్యాధికారాన్నియిచ్చినను అదొక్కటే సమయానుకూల పొందగలదు. ఇతరత సహకారముకు కొన్నిపరిస్థితులనిన గా అధిక సహాయమునకు వారివిధించవలసినవు-అని ఆజాదుగారనిరి-

---

భారతీయులకు గ్లస్టర్ డ్యూకుగారి సందేశము

ఐకమత్యావసరమును నొక్కిచెప్పుట

క్రొత్తఢిల్లీ జూలై౧౩—

గ్లస్టర్ డ్యూకుగారు భారతదేశపర్యటనము గించినమీదట భారతీయులకుక్రిందిసందేశము ను ప్రకాశ్యపరచినారు:

"ఇండియా ప్రస్తుతస్థితిముగా ఐకమత్యము కోనుండవలెనుచేయుం-అదికార్యాలయానికి సాకు వసును-ఐకమత్యముదీనికలుటలో మన్నంతకాలము ఇండియాఅద్భుతశక్తి సామర్థ్యాలు కలిగి యుండగలాదు.

"ఇట్టికాలమైనదేశములోనంతటను ఒక్కపద్ధతిప్రకారముజరుగుటయసంభవము. ఈదేశములోజాతిభేదములు,మతభేదములు, భాషాభేదములు, భౌతికభేదములు,వృత్తిభేదములు ఉన్నందువలన తప్పకుండా ఇకప్రజలు ఐకమత్యము కలిగి యుండవలెను-

"ఇప్పుడు యుద్ధగమనమునా విభేదాలు,ఐకమత్యానికిఆటవాంతరాలు అంతరించి పోవుచున్నవి-

ఇండియా, సింహళములలో నిమానాశా, సైనికశాఖలలోఅన్నిమతాలకు చెందిన భారతీయులుమిత్రులకుండలి సేవలో కలిసి ఐకమత్యము కొనవిచేయుచున్నారు- ఇదిని సంబేమాచాగా ప్రపంచయుద్ధమునకు ప్రజలందరును విశేషాలు వదలుకొని మిత్రమండలితో కలిసిరి. వారికర్తవ్యముఫలించుకర్తవ్యమ జపానువరదేశకొంత ఇది సురతంజయమేర్పడ అంచిరేయుటరెను-

"ఈయుద్ధమునుగిసినరువాత మిత్రమండలి వారుతిరిగిఅవసరస్వస్వకారముతో నూతనప్రపంచవ్యవస్థా స్థాపనకు పాటుపడుదురు-ఇక మెంపు మీకును ఉపభాగ్యములు చేకూరుగాక!"

గాంధీగారి క్రొత్తఉద్యమ లక్షణము

డా॥ పట్టాభిగారి వివరణ

బెజవాడ, జూలై౧౫-

డా॥ పట్టాభిసీతారామయ్యగారు జూలై ౧౫ వాటివివరయమ వర్ధామండిలో కాంగ్రెసు కార్యనిర్వాహకసమావేశానంతరము బందరుపోవుచు జూలై ౧౫ దేదిన బెజవాడిస్టేషనుప్లాట్ఫారము వద్ద పత్రికా విలేఖరులు 'కలప్రశ్నలకు క్రిందిసమాధానము విచ్చిరి-

స్వదేశ సంస్థానాలు

ప్ర:-రాబోవుకాంగ్రెసుఉద్యమము స్వదేశ సంస్థానములందుకూడా జేవరియబడునా?

జ:-భారతదేశమంతటను ఒక్కసారి ఉద్యమము ప్రారంభింపబడును- స్వదేశసంస్థానములు ఒక్కటే బ్రిటిషుఇండియాఒక్కటే- ప్రారంభింపబోయే గాంధీగారిఉద్యమము అనుసరించుటకు వచ్చిన పత్యాగ్రహోద్యమములకు సంప్రతి కించితుహింసా మూలమాత్రముపైన జరుగబడును-

ఈఉద్యమము ప్రజలంతరికిని, శాంతముగా దు కాణములపై పికెటింగుచేయుటవిషయంలో రెండు ధైనఅల్లరులగాని బెబ్బలాటలుగాని, ఆయిన ఆస్కారములేకుండచేయవలెనని గాంధీగారి యుద్దేశము-

ప్రతివ్యక్తియునుస్థితిని తనకుగనుపించి తనకు ఉద్యమమార్యక్రమాన్ని యేర్పాటు చేసుకోవలెను- అయితే పూర్తిగా అహింసాసిద్ధాంతమును అనుసరించియుండవలెను- అయితే ప్రతిసత్యాగ్రహిముందేచెప్పడము లేదు ;నిరసనలేదు-ఎవరికిని జైలుకుపోయే-ముఖ్యంపోవచారాదు- ఏ విషయమునకు కలగడంగారాదు- ఉద్యమమునాశాస్త్రాంగా ప్రారంభించబడును- కానిక్రమంలో పరిపూర్ణతచెందుటాగునవుండును- అవశ్యముగాను, కాపాడనదిమాగాను నుండను- క్రేరితమునకు నుండను-

అమెరికా రాయబారం జరుగునా?

ప్ర: అమెరికావారితోమైత్రోయబారము జరుగు సూచనలున్నావా?

జ:-అది బ్రిటిషువారి పని అమెరికావారి తారీఖ్యమునుసరించి హిందూదేశము మాట్లాడుటకు బ్రిటిషువారినిచ్చి ప్రభుత్వసలహా రాయబారాలు అమెరికాద్వారానడుపుట బ్రిటిషువారే నాధ్యతవహించుట- అందుకపగాహింసా దేశము యొక్కస్వాతంత్ర్యము బ్రిటిషువారితోఅనువుడు అమెరికావారికంటే- బ్రిటనఅమెరికా సామ్రాజ్యములో, తరబ్రిటనఅమెరికా కాపాడు కొనుటకు స్థాపించవలసినటువంటి సత్యాగ్రహపువిషయము కొనకముకమన్నది- ఇక హిందూదేశమును వాడకండిగాచేయుటకుచుటవా లమునకుయ్యేదేశము-

ఉపవాసదీక్ష

గాంధీగారిఉద్యమములో ఉపవాసమా మండలని చెప్పుచున్నారు- వారికిఉపవాసదీక్ష మరొకసారిపూనెదరాయని అడుగగా, గాంధీగారికిస్వేచ్ఛప్రవృత్తిస్వము వారిచ్చినంతకాలము విరావారదీక్షపూనరని పట్టాభిగారుచెప్పిరి-

(ఆంధ్రపత్రిక)

...

రాజేంద్రప్రసాదుగారి వివరణ

బొంబాయిపురంలో జూలైనెల ౧౪నతేదిన ఒకపత్రికా విలేఖరునితో డాక్టరు రాజేంద్రప్రసాద్ గారు ఇట్లుచెప్పిరి-

"గాంధీగారతోకడపటిచర్చలు, సమస్యచర్చ మతిముగిసాయువు కంటోయుచున్నారు- ఆ చర్చ కట్టకలితరమఇటో. టోరేరితిగా తరినించుచు నదితేగముగాను తెలిసిపోవును."

అఖిలభారత కాంగ్రెసు పరిషత్తు సభ్యులరు

పంజాబు గవర్నరు నిషేధాజ్ఞ

లాహోరు, జూలై౧౫

"రంగూను,బర్మాలనుండి తెప్పించుకొనిన గుంపాపాము"ఆనందరికో అఖిలభారత కాంగ్రెసుపరిషత్తువారు ఆసమాదానుండివిడుదలచేసినడుకువర్ స్వర్ణ్ ను తిరిగి ప్రకటించకూడదని యుపరచిపెట్టకూడదనియు పంజాబుగవర్నరు నిషేధాజ్ఞ చేసినారు.ఈకరస్వర్ణ్ ప్రతులు.దాని కత్తిరించ్ప్రతులు దానినుండికొన్ని భాగాలుగల వారించలేక్షతరములు ఎక్కడదొరకవటోనటే వాటిని ప్రభుత్వము స్వాధీనపరచుకొనును-

---

మదరాసుఅసెంబ్లీ సభ్యత్వములకు మరికొన్ని రాజీనామాలు

జూలై ౧౫ తేదీకటితిన మద్రాసు కాంగ్రెసు లెజిస్లేచరుపార్టీ సమావేశమునుండి ఇప్పటి వరకుఅసెంబ్లీసభ్యత్వములకు రాజీనామాలిచ్చిన కాంగ్రెసుసభ్యులసంఖ్య కదకొండుగాయినది.

చదవండి!

గోలకొండపత్రిక

చిత్రభాను సం॥ర ఆషాఢ శు॥ ౧౦ గురువారము.

దౌర్భాగ్యజాతి

భారతదేశమందు ముఖ్యమైనభాషలలో ఆంధ్రముకూడస్థానమువహించుచున్నది. ఆంధ్రులు మూడుకోట్లవరకున్నారు. ఈభాష ప్రాచీనమైనది. భారతదేశమందలి బహుభాషలు ఈ ౪-౫ వందల ఏండ్లనుండి ప్రత్యేకరూపముదాల్చి వృద్ధికివచ్చెనుకాని ఆంధ్రము ౧౦౦౦ ఏండ్లనుండివృద్ధికివచ్చినది. భాషలో పుష్టి, మాధుర్యము, శ్రావ్యత, వైవిధ్యము అన్నియుఉన్నవి. ఆంధ్రులు పనికిరానివారుగా ఉండియుండలేదు- మగధరాజ్యాన్ని పడగొట్టిన ఆంధ్రభృత్యులు, శాతివాహనుల ద్వారా మధ్యదేశముపేలిన ఆంధ్రులు, కాకతీయులు, విజయనగర చక్రవర్తులు తూర్పుచాళుక్యులు, వీరందరును మహాసామ్రాజ్యాలనుస్థాపించిరి.ఆంధ్రులుతూర్పుదీవులలోపలనరాజ్యములను స్థాపించిరి.నౌకావ్యాపారములోపేరుపొందినవారు. అన్నీ బాగానేఉండెను. కాని తంజావూరు మధురరాజ్యాల పతనానంతరము ఆంధ్రులు "నానాటికి తీసికట్టు నాగంభట్టూ" అన్నసామెతవలె పోపోనీల్లకుం బల్చనై దిక్కు-లేనివారై ఆత్మవిశ్వాసములేనివారై, భౌగోళికముగా చారిత్రికముగా, ఇతరులఒత్తిడికి నలిగి క్షీణించిపోవుచూవచ్చినారు.

ఇప్పుడు భారతదేశములో దౌర్భాగ్యజాతి ఏదిఅంటే అది ఆంధ్రభాషాకుటుంబపుజాతియని చెప్పవచ్చును. అదేమిచిత్రమో ఆంధ్రులు అన్నిదిక్కులా అన్నివిధాలా నలిగిపోవుచున్నారు. ఆంధ్ర నగరముగా ఉన్నట్టి, పూర్వమాంధ్రులచేస్థాపితమైనట్టి చెన్నపట్నమును పేరుగల మద్రాసును అరవవారు తమదనియే దానినాక్రమించుకొని కూర్చున్నారు. హైద్రాబాదు ఆంధ్రులనగరము. కాని అందు ముసల్మానులే ఎక్కు-వగనున్నారు. ఆంధ్రులకే స్థానమున్నూ కానరాదు. దక్షిణములో ఆంధ్రభాషను అరవవారుతమసంగీతములో బహిష్కరించుచున్నారు. బళ్ళారిప్రాంతములో కర్ణాటకులు ఆంధ్రులకు స్థానములేకుండా అచ్చటిఆంధ్రులను తమలో కలుపుకొన జూచుచున్నారు. ఉత్తరములో నిజామాబాదుజిల్లా ఆంధ్రులది. దానిపై జిల్లాయగు అదిలాబాదుకూడా ఆంధ్రులది. కాని నిజామాబాదులోనే మహారాష్ట్రులుఒత్తిడిచేసి పల్లెలలో చాలా గ్రామాధికారాలు సంపాదించుకొని మహారాష్ట్రములో లెక్కలువ్రాసి ఆంధ్రరైతులకిబ్బందికలిగించుచున్నారు. ఇక ఆదిలాబాదుసంగతి ఎత్తుకొన నవసరమే లేదు.తూర్పులో ఉత్కళులు విజృంభించి గంజాములోని ఆంధ్రులను నాశనముచేసి వారలనంతా ఓఢ్రులనుగా చేయ జూచుచున్నారు, దక్షిణములోని మైసూరులో రెండుజిల్లాలలో విశేషముగా ఆంధ్రులేయున్నారు. కాని ఆసంస్థానములో ఆంధ్రులకు బళ్లులేవు. హైద్రాబాదుసంస్థానములో ఉర్దూయెట్లు విజృంభించినదో మైసూరులో కర్ణాటకమట్లు విజృంభించినది. ఇవి భూగోళరీత్యా కనపడు చిక్కులు.

ఇక చారిత్రికముగా చూచినట్లైన ఉర్దూనవాబు ఏలుబడిలో ౯౦ లక్షల ఆంధ్రులున్నారు. కన్నడమహారాజు ఏలుబడిలో ౧౦ లక్షలాంధ్రులున్నారు. తమిళనాడులో ౩౦ లక్షల ఆంధ్రులున్నారు. ౧౦లక్షలకు పైగాఓఢ్రులకు ఏర్పడిన ఉత్కళరాష్ట్రములోకలిసిపోయినారు. బొంబాయి రాష్ట్రములో ౨ లక్షలవరకున్నారు. బర్మాలో ౫ లక్షలవరకున్నారు. ఈవిధముగా ఆంధ్రులకు ఒక ఐక్యత లేకపోయెను.

ఇట్లుండినను బ్రిటిషిండియాలో తమకుకలిగినట్టి జిల్లాలవరకైనా ప్రత్యేకాంధ్రరాష్ట్రమును ప్రసాదించుడుఅనికొంవండ్లనుండి ఆంధ్రులు ఆందోళనము చేయుచున్నారు- ఇన్ని చిక్కులున్నను ఆంధ్రులకింకను ప్రత్యేకరాష్ట్రానికి సకారణమైన అధికారమున్నది. కానీవీరిమాట ఎవరున్నూ వినలేదు. సైమన్ కమీషన్ కాలములో వారికి సుస్వాగతమిచ్చి మాకొక ఉత్కళరాష్ట్రమును ప్రసాదించండి అని ప్రార్థించిన ఓఢ్రులకు అడిగీ అడుగకమునుపే ప్రత్యేకరాష్ట్రములభించెను. సింధుకు ఒక ప్రత్యేకరాష్ట్రము లభించెను. అది ముసల్మానుల ఆందోళఫలితము. ఈరెండుచాలాచిన్నరాష్ట్రాలు. ఆంధ్రులకోరేరాష్ట్రములోసగము మాత్రమే ఉండునట్టివి. మరి ఈరెంటి ఆందోళన సైమనుకమిషన్ కాలములోనేపుట్టినది. అంతకుపూర్వము ౨౦ ఏండ్లకుపైగా ఆందోళనం చేయుచుండిన ఆంధ్రుల నెవ్వరువిచారించకపోయిరి. పోనీ కాంగ్రెసువారైనా కాంగ్రెసు మంత్రివర్గ మేర్పడినతర్వాత సహాయపడుతారా అంటే, సహాయపడినట్లేఉండింది. తీర్మానాలు అయినట్లేఅయ్యెను. గవర్నరుగారు సిఫారసు చేసినట్లేచేసెను- కాని అంతలో ఏమి చిదంబరరహస్యము జరిగెనో ఏమి కుంభకోణంజరిగెనో ఆంధ్రరాష్ట్రానికి పార్లమెంటులో పెద్దసున్నచుట్టి తిరుగగొట్టిరి.

ఉత్కళరాష్ట్రము ఏర్పడితే సంతోషమేకాని వారు తమభాషను మాట్లాడుజనుల హద్దువరకు న్యాయముగా హద్దులేర్పాటుచేసుకొనరాదా? గంజాం జిల్లాలో ౧౦లక్షల ఆంధ్రులను తమరాష్ట్రములో ఏలకలుపుకొనవలెను.కలుపుకుంటే ఆంధ్రులకు వారిభాషలోవిద్య, వారిభాషలో కోర్టురిజిస్ట్రేషన్ సౌకర్యాలు వారు బహుళముగాఉండు గంజాంజిల్లాప్రాంతాలలో ఏర్పాటుచేయవద్దా?అటుచేయక వారిబళ్లనుమూసివేసి వారికి ఓఢ్రమే బలవంతముగానేర్పి కోర్టులలో తెనుగును తుడిచివేయించి భాషాదౌర్జన్యముచేయుట ఎట్టిపరిపాటి? ఈదౌర్జన్యాన్నిగురించియే ప్రకృత మహాసభాధ్యక్షులైన శ్రీ విజయనగరం మహారాజగారు ఉత్కళ మంత్రివర్గానికి తెలుపుకొన్నారు.

ఉత్కళరాష్ట్రములోని జనాభాపద్ధతినిగురించి ౧౯౩౧ జనాభాలో ఇట్లు వ్రాసినారు.

"ఓఢ్రభాషరానివారిని ఓఢ్రులనుగాను తద్విరుద్ధముగాను తెలుపుటకై జనాభాకాలములో ఒక మార్గప్రచారము జరిగెను. ఓఢ్రుల వాదానికి బలమిచ్చుటకై బంగాళీభాషనుకూడా తెలిసినవారు తమకు ఓఢ్రకూడవచ్చునని వ్రాయించిరి. ఆదేవిధముగా ఓఢ్రమేకాక దానితో సరిసమానముగా తెనుగుభాష తెలిసినవారున్నూ ఆమాటను కప్పిపుచ్చి తమకు ఓఢ్రముమాత్రమే వచ్చునని వ్రాయించిరి. ఆందోళనము చేయువారందరిలో ఓఢ్రజనులు చాలా వికారముగా ఆందోళనము చేయునట్టివారు."

ఇది అచ్చటికథ.

ఇక మైసూరుకథ వినండి. మైసూరు సంస్థానములో ౧౯౩౧ జనపరిగణనప్రకారము ప్రతి ౧౦,౦౦౦ మందిలోజనులు ఈక్రిందివిధముగా విభజింపబడినారు.

కన్నడులు	౬౯౫౩
తెనుగువారు	౧౫౮౨
హిందీ	౯౪౮
తమిళులు	౪౭౮

ఇక్కడ గమనించవలసినదేమనగా ఆంధ్రులకుసంఖ్యనుబట్టి రెండవస్థానము. మూడవస్థానముహిందీది.అనగాఉర్దూది అనగాముసల్మానులది- నాల్గవస్థానం అరవవారిది. అయితే ఇందలి చిత్రమేమనగాఆంధ్రుల కొక్క-బడికూడాలేదు. ఉర్దూవారికి ౫౦౦కు పైగాబళ్లున్నవి. ముస్లింస్త్రీలకు ప్రత్యేకముగా బళ్లున్నవి. అరవవారికిన్నీ బళ్లున్నవి- మరిఆంధ్రుడేమి పాపముచేసెను?

ఇక హైద్రాబాదు కథ వినండి. ౧౯౩౧ జనాభాప్రకారం ప్రతి ౧౦౦౦౦ మందిలో

ఆంధ్రులు	౪౮౩౦
మరాఠీలు	౨౬౨౩
కన్నడులు	౧౧౨౨
ఉర్దూ	౧౦౯౦

ఈప్రకారంగా ఉన్నారు. కాని తెనుగేమిటి, మరాటీకన్నడములకుకూడ దిక్కు-దివాణములేకుండాఅయిపోయింది

మద్రాసురాజధానిలో ప్రతి ౧౦౦౦౦ మందిలో

తమిళులు	౪౦౧౩
తెనుగువారు	౩౭౬౯
మళయాళం	౭౯౦
ఓఢ్రం	౩౯౧

ఈప్రకారంఉన్నారు. కాని ఓఢ్రులకు ప్రత్యేకరాష్ట్రం' ఆంధ్రులకులేదు.

దక్షిణములో తమిళులకు రేడియో కలదు. మద్రాసురేడియోలో తమిళానికేప్రాధాన్యత నిచ్చినారు. హైద్రాబాదులో ఆంధ్రులకు ప్రత్యేక రేడియోలేదు. బ్రిటిషిండియాలో ఆంధ్రజిల్లాలలోనైనా రేడియోస్థాపించుడని ఆందోళనముచేయుచున్నను వినిపించుకొను వారులేరు.

ఈవిధముగా ఆంధ్రులు క్షీణదశను పొందుచున్నారు.దీనికిఆంధ్రులేచాలవరకు బాధ్యులైయున్నారు. మైసూరులోని అల్పసంఖ్యాకులగు ముసల్మానులు ఆందోళనచేసిరి కాని ఆంధ్రులుచేసిరా? అచ్చటివారు ఆంధ్రములోబళ్లుండవలెనని కోరిరా? లేదు. మరిఆంధ్రమహాసభవారు అచ్చటిఆంధ్రులను విచారించుకొనిరా? ఎన్నడో మరచినట్లు ఒకతీర్మానం చేసిరి. అంతటితో ఆముచ్చటనేమరచిపోయిరి. పట్టింపులేని జాతినిఎవరువిచారింతురు.

మరిహైద్రాబాదుఆంధ్రుల లక్షణాలుచూడుడు. ఆంధ్రభాషకు ఆంధ్రమహాసభలో ప్రాముఖ్యత ఇచ్చినట్లైతేఅదొకతప్పా?ఆంధ్రమును "శుద్ధభాషాసంస్కృతి వాదుల" ముఖాన వినరిపారవేయుమనునిజాంరాష్ట్రాంధ్ర నాయకుల ధోరణినేమనవలెను. హైద్రాబాదురాష్ట్రములోని ఆంధ్రులకు భాషాభిమానములేదు. హైద్రాబాదు ఆంధ్రులకు అక్కన్న మాదన్న కాలమునుండియే ప్రాముఖ్యస్థానము కూడాలేదు ఆంధ్రులభాష చాలాహేయస్థితికివచ్చినది-

ఇకఓఢ్రమందలి మన ఆంధ్రులలక్షణాలుగమనించండి. ౧౯౩౧జనాభారిపోర్టులో ఇట్లువ్రాసినారు:

"౧౯౨౧ జనాభాలోఉక్కళంలోఆంధ్రులుతమమాతృభాషఓఢ్రమనివ్రాయించిరి. ఇదేమికారణమని ప్రత్యేకముగామద్రాసుప్రభుత్వమువారు విచారించగాఓఢ్రులవలె సర్కా-రుఉద్యోగాలదొరకునేమో తెనుగువారముయేమాకుఉద్యోగాలియ్యరని వేమఓఢ్రులమనితెనుగువారుచెప్పుకున్నారనితేలింది పైగాఉక్కళంలో ఓఢ్రజనాభా తీసుకొనువారు (ఏన్యూమరేటర్లు) ఎక్కు-వగాఉన్నారు. వారు ఓఢ్రములోనవ కొన్ని చేసివారాలుబలపాందితెనుగువారిలి ఓఢ్ర మాట్లాడేవారుఅనివ్రాసుకొన్నారు."

ఈవిధముగా ఆంధ్రులే ఆత్మాపచారముచేసుకొన్నారు- మొత్తముపై యూరోపుఖండములో యహూదీలకు (జ్యూలకు) ఏగతిపట్టిందో ఆగతి ఆంధ్రులకుపట్టిందనవచ్చును- ఆంగ్లములో ఉత్తమోత్తమకవి షేక్స్పియర్ సృష్టించిన షైలాక్ తనయహూదీలగతిని ఇట్లు చెప్పుకొని వాపోయెను_

"Suffrance is the badge of or tribe"

"బాధలోర్చుటయేపరిపాటిమాకు"

అదేవిధముగానేమఈ ౨౦శతాబ్దము లో ఈభారతదేశములోని ఆంధ్రులు దిక్కు-లేనివారై అవస్థలుపడుచున్నారు-

విజ్ఞానవర్ధని.

● నీలనది

ఈజిప్టుదేశాన్ని అతిపురాతనకాలములోని హిందువులుకనిపెట్టారు-దాన్నిమనవారు మిశ్రదేశమనిరి-అందలి నైల్(Nile)అనునది నల్లగాఉంటుంది- అందుచేత మనవారుదానిని నీలనదిఅనిరి- దానివర్ణన మనపురాణములలో కన్పది-నీలనదికి కాళీనది, కృష్ణానది అనికూడా పేరులుండెను-పురాణాలలో దానినిగురించి యిట్లువ్రాసినారు-"ఈపవిత్రనది అమరసరస్సులో పుట్టుచున్నది-అమరసరస్సుసోమగిరివద్దఉన్నది,,క్రీ-శ- ౧౮౬౦లో ఒకయూరోపుప్రయాణికుడు ఎవరున్నూపోనట్టిప్రదేశాలకువెళ్లెను-అతడు పురాణాలలోనివర్ణనబట్టిఒకపటము వ్రాసుకొన్నాడు- దానిప్రకారంప్రయాణముపై నీలనదిపుట్టుస్థలానికివెళ్లెను-అచ్చటిసరస్సును అచ్చటిజనులుఇప్పటికిన్ని అమరనదిఅనివాడుతారనిన్ని అచ్చటిపర్వతాలను చంద్రునిపర్వతాలు (సోమపర్వతము)అని చెప్పుకొంటారనిన్ని అతడు తెలిపినాడు-

● సనాలవట్టీలు

పూర్వంరకన తెనుగుదేశంలోకొందరు జమీందారులుస్త్రీలను గిన్నెలతోకొలిపించిదానినిండుగాపైసలుకొలిపించి పన్నుతీసుకొనేవారని కొన్నికథలువినుచుందుము, గోలకొండ రాజ్యములో అట్టివిరెండుకావులుజరిగినవి-అందొకటి అరుట్లజాగీరువద్దఉండే రాచకొండమర్గమువద్ద జరిగిందని అందురు, రాచకొండకు ౨మైళ్ళదూరములో ఒకచిన్నచెలిమఉంది-దానివద్దఒకపెద్దగుండుఉంద. దానిపైఒకకానఉంది-దానిప్రక్కన ఒక స్త్రీఇద్దరుబాలుర విగ్రహాలున్నవి.ఇవేమిటిఅంటేస్థానికులిట్లుచెప్పుతారు "ఈప్రాంతంలో ఒకదుష్టసంస్థానికుడుండెను. అతడుచిల్లరజనం స్త్రీలస్తనాలనుగిన్నెలతోకొలిపించి ఏగిన్నెసరిపోతుందో ఆగిన్నెనిండుగాపైసలు పన్నుగాయివ్వ ఏర్పాటుచేసెను. ఈ స్త్రీవిగ్రహంచాకలిదానిది. "ఆమెగ్రహచారంవల్ల ఆమెకు చాలాపెద్ద స్తనాలుండినవి, అందుచేతచాలాపెద్దగిన్నె కొలవవలసివచ్చినది-దానిప్రకారం చాలాపైసలపన్ను ఎక్కు-వగా ఇచ్చుకొనవలసివచ్చింది. తానంతయివ్వలేనని మొరపెట్టుకొన్నావినకపోయిరి! అప్పుడామె ఆదేస్థలమందు తనయిరువురిపిల్లలతోసహా ఆత్మహత్యచేసుకొనెనట.

● గిల్లదండ

మనతెనుగువారిలో క్రికెటువంటిఒకఆట ప్రాచీనమునుండియు ఆచారంలోఉన్నది- దానిని బిల్లంగోవి,గిల్లిదండ, దండులి,చిల్లకోల, అనిచాలాపేరులతో వ్యవహరింతురు- ఒకచిన్నజేనెడు కర్రపుల్లను అర్ధగజముపొడవుండుకట్టెతోకొట్టుదురు-అకట్టెలు రెండున్నూ సాధారణముగా చేతికర్రలంతవుండము గాఉండును. వాటితోఆడునప్పుడు పిల్లలుపెద్దకర్రతోకొలుతురు- అకొలతను ఒకటి,రెండు,అని పేర్కొ-నరు-వాటికిబదులుగా వేరేపేరులున్నవి-ఆవేమోమాకుతెలియవు-అవితెలిసినచోఆభాషయెట్టిదో గ్రహించుకొనగలుగుదాము.

సుప్రసిద్ధుడగు బుద్ధఘోషవిద్వాంసుడు_అతడుఐంచుమించు ౧౫౦౦ఏండ్లక్రిందటివాడు- అతడుతనకావ్యాలలో ఒకచోటఉంటనే "ఘటికాఖేలనంఅనుపేరునో వర్ణించినాడు- ఘటికఅనగా చిన్నకర్రపుల్లనుపెద్దకర్రతోకొట్టుఆటఅని అతడువర్ణించినాడు- మహాభారతములో కౌరవబాలురు ఇట్టిఆటనేఆడినట్లు కానవచ్చుచున్నది-దానినిఅందు "వీటి"అనివర్ణించినారు- ఈ"వీటి"యేమన గిల్లదండఆటయేమో పరిశోధకులు నిర్ణయించగలరు.

బ్రిటిషునౌకానష్టములు

పార్లమెంటుసభలో

రహస్యచర్చ

లండను జూలై ౧౬-

నేడుబ్రిటిషుపార్లమెంటు ప్రభువులసభ కామన్సుసభరెండున రహస్యముగా నౌకానష్టములగురించిచర్చించినవి.

ప్రభువులసభలో క్రాన్బోరన్ ప్రభువు రహస్యచర్చపద్ధతినిఅంగీకరింపగోరుచు "ఇప్పుడుగా నిజకమెందుగాని శత్రువునౌకాపరిస్థితినిగురించి ఎంతతెలుసుకొన్నఅతనికి అంతనిలవువుయొత్తు బంగారంవంటివిలువగలవైయుండును- శత్రువుకుప్రస్తుతముసరిగా పరిస్థితి తెలియకుండనుటకుమాకు మంచియవకాశమున్నది-అందువల్లనీవివరాలు శత్రువుకుసాధ్యమైనంతవరకు తెలియకుండాఉంచుటఅవసరము అనిచెప్పెను.

కామన్సుసభలో నౌకానష్టములనుగురించి బహిరంగముగాచర్చించవలెనని వాదించువారు దీర్ఘముగాప్రతిపాదనకు వ్యతిరేకముగామాట్లాడిరి. సభకొంతఉద్రేకముగానుండెను- కాని సర్ స్టాఫర్డుక్రిప్సుఏమాత్రంచలించలేదు-తీర్మానమువోటుకుపెట్టగా కార్మికసభ్యుడుషిన్వెల్ గారుఒక్కరే వద్దు అనికేకవేసిరి-అవిధంగాకామన్సుసభ ప్రభువులసభకూడ వోట్లులెక్క-పెట్టనవసరంలేకుండానే రహస్యసమావేశానికి ఉపక్రమించినవి-

నౌకాపరిస్థితిగురించి కామన్సుసభ రహస్యముగాచర్చించి లేచినతర్వాత ప్రభుత్వమువారిచే క్లుప్తముగాప్రకటనచేయబడినది-అదిస్పీకరు అనుమతితో చేయబడినది-సభవారు నౌకాపరిస్థితిని గురించిపరిశీలించి ప్రభుత్వమువారుచేసినప్రకటనను వినిరి-అని ఆప్రకటనతెలిపెను-

కాంగ్రెసుతీర్మానము

సర్. యస్- రాధాకృష్ణగారి

అభిప్రాయము

కాంగ్రెసువారుచేసిన తీర్మానమును గురించి సర్-యస్-రాధాకృష్ణగారు కాశీలోగావించినఒకఉపన్యాసమందిట్లు చెప్పినారు సమిష్టిసత్యాగ్రహమును ప్రారంభించవలసినఅవసరము కాంగ్రెసుకకలుగకుండిన బాగుండునని నేనెంతోమారములంచుచున్నాను-దానిని ప్రారంభించుటవలనగందరగోళము ఎక్కు-వయగును- ఉపద్రవము-సంభవించును-అయితేదాని ప్రారంభముయొక్క-అవసరము కల్పుటయనునది బ్రిటిషువారియొక్క-భావశుద్ధినిబట్టియు కాంగ్రెసుకోరికఒప్పుకొని నిజమైనరాజ్యాధికారమునుప్రజలప్రతినిధులకప్పగించుటకుసంసిద్ధులైయుండుటనుబట్టియుఉండగలదు-దానివల్లబ్రిటను తనసామ్రాజ్యసంపదనునిల్పుకొనుటకొరకుగాక లోకప్రతిష్ఠకొరకుగాని పోరాడుచుండుటలేదనియు అన్నిజాతులసమానత్వముకొరకును పోరాడుచున్నదనియు ప్రపంచమునకుచాటినట్లుఅగును,

నిజాంరాష్ట్రాంధ్ర మహాసభ

కార్యకారిణీసంఘము

నిజాంరాష్ట్రాంధ్రమహాసభ కార్యకారిణీసంఘసభ్యులపేర్లు ఇదివరలో ప్రకటించబడినవి.కాని వాటిలోఒకపేరుపొరపాటున పత్రికలకు చేరలేదు-అచోటకరీంనగరమండల కార్యదర్శి శ్రీ యుత ప్రభాకరరావుఅని చేర్చుకొనవలెనని శ్రీ అధ్యక్షులగు రామకోటీశ్వరరావుగారు తెలుపుచున్నారు.

ఆజాదుగారి అస్వస్థత

రాష్ట్రపతి మౌలానాఅబుల్ కలాం ఆజాద్ గారు ఇన్ఫ్లుయంజాజ్వరంతో జబ్బుగానున్నందున తమకార్యక్రమమునన్నిటినిరద్దుపరచినందుకు చింతించుచున్నారు-

మౌలానా ఆజాద్ గారు సింధుమంత్రివర్గముతో అచ్చటి కాంగ్రెసు వారుకు ఉండవలసినసంబంధమును గూర్చినిర్ణయ మొనరుగగలరను ఆశతో కాంగ్రెసువర్గాలవారిరాకకై ఎదురుచూచుచున్నారు

స్థానిక వార్తలు

ఆంధ్రయువతీమండలిపక్షమున, సోమవార ము౧౩-౭-౪౨ వతేదిన హైద్రాబాదునగరమందు శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయమునందు సభజరుపబడెను. శ్రీమతి. యల్. సత్యవతి బాయిగారు అగ్రాసనమునహించిరి.

శ్రీవిదుమ వెంకటశేషయ్యగారు "భాషాసేవ, స్త్రీలకర్తవ్యము" అను విషయముపైనుపన్యసించి రి. పూర్వకాలమునమెల్ల మున్నగుఆంధ్రకవయి త్రులుగావించిన భాషాసేవనుగ్గడించుచు తరిగొం డ వెంకమాంబమున్నగు ఆధునికులుకొందరుచేసిన సేవనుదహరించుచు, ఇప్పుడుపాశ్చాత్యనాగరక తావ్యామోహముచేతను ఇతరభాషాభ్యసనముచే తను, రెంటికినిచెడినరేవడిమాదిరి మనమస్వభాషా భిమానము, ఆసక్తితగ్గిపోయిఇతరభాషలకూడ అ ఆవసరేదనితమవిచారమును వెలిబుచ్చిరి. పూర్వ కవయిత్రులుదారిచూపి ఆధారములుకల్పించినప్పు డు అప్రవాదముపై స్త్రీలుతమభాషాసేవయొక్క సౌధమునునిర్మించవచ్చునని ప్రబోధించిరి. స్త్రీ లురాజకీయావసరములకును ఇతరపనులకునుకొలది అవసరభాషలను నేర్చుకొనవచ్చునుగాని వెగటౌన మందు మెల్లాస్వభాషాభ్యాసముననుబడును స్వయం పరపలెననిశలవిచ్చిరి. ఉపన్యాసకులుభోగకత మునుండి కొన్నిఘట్టములలోని మధురములగు ప ద్యములను వ్యాఖ్యములుగాజదివి అందులోనియర్థ గాంభీర్యమును స్వారస్యమును వెల్లడించిరి. ఇతర భాషలలో స్త్రీలవాఙ్మయముజాలవాఙ్మయముల ప్రత్యేకశాఖలుగలవనియు ప్రత్యేకముగా బా లురకొరకు వెలువడుపత్రికలు బెంగాలీ, హిందీను రాటీమున్నగుభాషలయందు కలవనియు అట్టి బాఙ్మ యమునుమనభాషయందు రచించుటకొయ్యవలను చియుప్రబోధించిరి. బాలురయొక్కయానసికప క్తికీలాభముగలుచించి వారి బుద్ధివిస్తారమున కుపక రించునట్టియు వారిగ్రహణశక్తికి తగినట్టియు వాఙ్మయమును ప్రత్యేకముగా వెలువరించుటకునుసమ నియుతాసేవకునిమళ్ళీలుము ఎక్కువరహిత్యల నియుప్రబోధించిరి. ఉపన్యాసకులుభాషానిష ను మీరుగ అనేకాంశములను మిళ్ళితముగా చ ర్చించిరి.

శ్రీమతి. లో. కర్యకతీబాయిగారు శ్రీ సీతయ్యగారియుపన్యాసము నుగ్గడించుచు మా తృభాషాభిమానము మానవునికి సహజమనియు అంతటిలోఆయాభిమానము దురభిమానముగామా రరాదనియుప్రబోధించిరి. ఆంధ్రభాషయొక్క యుక్తినిగరిసన్యాప్రజాపతి భాషలతోఆంధ్ర భాషకుగల సంబంధమునుదెల్పించుచు ఈరెండు భాషలకుగలభేదాభేదములను తెలియజేయుచు, మాధు ర్యములున్ను తెలుగులోనేరీ శ్రోత్రసోగమును దా ల్చి ప్రకాశించుచున్నదనిపుడిరి. సరన్యాకారభాషావాదములలోన తెనుగుకు మిక్కిలియిష్టి, ఫ్లాకసంకర సేకరించదని వెలిబుచ్చిరి. ... మునుయొక్క భాషాంతరీకరణము ... మాతృభాషయొక్క ఆందము తెనుగుకు ... రి స్వతంత్రతస్పష్టిజను పరిచి... ఆశ్రీ ఆ ... శ్రీ లక్ష్మణరావుగారి అభిప్రాయములు ... ప్రశ్నించిరి. ఆ. సఖపత్రికా శ్రీకృష్ణదేవరా యలంటి ఆంధ్రసభపురు మాసి సేవచేసినియు మన భాషలోస్వతంత్రనిర్మాణమును పాటలు, కథలు, కీర్తనలు, గీతములు ... వారిని

పునరుద్ధరించుటకర్తవ్యమనియు ప్రబోధించిరి. కథలు,నవలలు, శాగీతాలు మున్నగునవికూడ భాషకుపుష్టినొసంగునని సెలవిచ్చిరి. పూర్వపు ఆంధ్రులకళాకౌశల్యమును జ్ఞాపకమునకు దెచ్చుచు, ఆంగ్లుఆస్వకీయములగు కళా సంప్రదాయముల ను మరువరాదని హెచ్చరించిరి.

స్త్రీలుదేశభాషలందు ప్రసిద్ధిగాంచిన తెలుగు తల్లియొక్క సేవచేయవలయుననియు అట్లుచే యుటకవకాశముగలదనియు ప్రబోధించిరి. ప్రతిదినముజరిగినవ సంగతులు ఒక డాయిరీయాపకమున గ వ్రాసిపెట్టుటకుపాటుపడినచో అదియేఒకపుస్తకముగా రచనకిందికిరావచ్చుననియు యువతీమండలి మున్నగుసంస్థలనుండి పుస్తకములను పత్రికలను తెప్పించుకొనితమవిజ్ఞానమును పెంపొందించుకొని భాషాసేవకై కృషిచేయవలయునని ప్రబోధించిరి.

... ...

హైద్రాబాదులో సికింద్రాబాదులలో కష్టైచాలినంతలేదనుఘోష ఎక్కువైనది. దీనికికారణము రైలుసౌకర్యము చాలినంత ఉపకరించకుండుటయని అనుచున్నారు. రైల్వేవారికి ఇదివరకెన్నడులేనంతపని ఎక్కువగిలినను అనేకచేనులనుం హైదరాబాదు సికింద్రాబాదులకు జూను నెలనుండి జులైగరవతేదివరకు ౧౫౦వాగనుల కట్టెను రవాణాచేసినారని నైజాం రైల్వేవారు తెల్పుచున్నారు.

... ...

౧౯౪౨జూను ౩౦వతేది తోఅంతమగువారంలో హైదరాబాదునగరమందలి సెంట్రల్ బ్యాంకుయొక్కనికడ లాభము నిలువతోసహా రూ౨౩౦౯౮లు అని ప్రకటించబడినది. ప్రతిశతి ...రూ౨౭.. వాటాదార్లకు లాభాలుగాయివ్వబడినవి.

... ...

ఆంధ్రమహాసభ

కార్యకారిణీసభ్యుల నియామకము

ఆంధ్రమహాసభా ధ్యక్షులువారు ౧౯౪౨మేనెల ౨౭వతేదిన తెలంగాణ,గోల్కొండ,పత్రిక ... సుజాత పత్రికలలోను, ౧౯౪౨ వతేదిసంచిక ‹ఆయ్యవిల›, పత్రికలోను, కార్యకారిణిసభ్యులపేర్లను ప్రకటించియుండిరి ఆప్రకటనలో తక్షణంసంకలము చేసిన మాపేర్లకూడకలవు, మహాసభాధ్యక్షులవారుమాఅంగీకారముపొంది మాపేర్లనుప్రకటించలేదు. ఏకారణం మహాసభలో ఆమోదింపబడిన రాజ్యాంగసంస్కరణ తీర్మానసందర్భమున మాకుపెర్పడిన త్యాగపథకేములకు సంబంధించి వననదేమాల నివారించుమామహాసభాధ్యక్షులవారుచేయుదునునిప్రకటనచేయునిపేడి పట్యక్ష ము వెల్లడిగాకించిరనిగవాలపున సహకరించుట భీమాలమున మమ్మల్ని ప్రశ్నించినను, పేరు మాసభ్యత్వములమునంగీకరించకలేదనియు, త్వరలో ఆలిపితమై పూర్తివివరములతోకూడినప్రకటన గావించనున్నదనియు సహచరులకు మహాజనులకును నివేదించు మున్నాము.

౧౯-౧౦-౪౧ మం. రామచంద్రరావు
హైదరాబాద్ చిక్కేపల్లి రామచంద్రరావు
పర్వ రంగారావు

పత్రికాస్వీకారము

"తెలుగు హారిజన్"

ఋషిప్రోక్తములనదగిన గాంధీగారి వ్యాసము లుపరభాషలపెక్కింటిలో హారిజన పత్రికను నాదరూపమునైవెలయుచుంటుటయు, తెలుగులోగూడ "హరిజన" పత్రిక వెలువడినకాగుండె డిదేయని యాంధ్రులు కౌతుకముతో నున్నకొడా ఆలోఆకోర్కతీరునట్లు తెలుగుహరిజనపత్రిక బయటపడినది.

దీనిగరేకంరికి మాకార్యాలయమునకుచేరనది. అభినందనములతోఅందుకొన్నారము. చిరకాలమునుండిపత్రికాప్రపంచమున గడిదేరిన ఆయుగుమిల్లిపాంబశివరావుగారు అనువారుదీనికి సంపాదకులుగనుండిరి. గభీరార్ధగుంభితములై ప్రశ్యతృకపటిష్ఠములగు గాంధిమహర్షియొక్కవాక్యములకు తెలుగుసేత సాధారణవిషయము గాదు. అట్టిభారమునుగుర్తెరిగి చక్కని శైలితో, సుబోధనగుభాషతో సర్వజనరంజకముగ తెనుగులో దీనినివెలయించుచున్న సంపాదకులప్రజ్ఞ యభినంద్యము. తెనుగువారందరును దీనినొకిచదివి న తప్పకవిజ్ఞానభాజనులగుదురు. ఇందలి తెనుగుసేత మూలమునకనుసరించియే యున్నది.

ఇదితిరుపతినుండి నడిపింపబడుచున్నది. సైజు ఇంగ్లీషు హారిజను సైజు, విడిపత్రిక వెల ౦-౧-౩. కల్దారు. సంవత్సరచందా ౩-౦-౦ కల్దారు. కోరువారు దీనికార్యస్థానమునకు (తిరుపతి) వ్రాయవచ్చును.

ఇదిచిరస్థాయియై మహర్షి యాశయములను ఆంధ్రప్రజలకందించుచుండునట్లు భగవంతుడను గ్రహించుగాక!

తిలకువర్ధంతికి పిదప సత్యాగ్రహారంభమా?

జులైనాలుగవతేదినరాత్రిలో కరాచీనగర జిల్లా కాంగ్రెసుకమిటీయాజమాన్యమున ఒకసభజరిగిన ది. ... ప్రజలుబోధించుట యే ఆసభ ... సభ యొక్క ...

అసభలో, సింధుకాంగ్రెసుకమిటీ ప్రసిడెంటు జా. సోయిరాం గిద్వానిగారును, సింధుశాసనసభలో కాంగ్రెసుపార్టీనాయకుడు సిద్వానిగారును మాట్లాడిరి.

"కాంగ్రెసువారుప్రారంభింపదలచినసత్యాగ్రహోద్యమము లోకమాన్య తిలకువర్ధంతియైన తర్వాత ఆరంభమగునని ... సింధురాష్ట్రము ఈయుద్యమమున చేరకుండజాలదు.

ఇతరరాష్ట్రాల స్వరక్షణను భద్రముచేయుచున్నజనాహజర్యమైనై కాంగ్రెసు ఆమోదమును చూపజాలదు. కాంగ్రెసుమహాసభ ప్రజాస్వామ్య ధర్మము నవలంబించు ... వారుఆసభలో చెప్పిరి.

అఖిలభారత భీమాఏజంట్ల ద్వితీయమహాసభ

హైదరాబాదుదక్కను ౨౨-౭-౪౨

ద్వితీయ అఖిలభారతభీమాఏజంట్లమహాసభ ౧౯౪౨ఆగష్టు ౩౦వతేదిన బొంబాయినగరము నజరుపుటకు నిశ్చయించినారు. సదరు మహాసభా స్వాయిసంఘకార్యదర్శి శ్రీయుతసూరంపూడిశివరాజాపంతులుగారు సదరు మహాసభాసందర్భములోయిచ్చుట భీమాఏజంట్లను కొంతమందిని కలిసినేడు బొంబాయిపోవుచున్నారు.

పుస్తకములు

హైద్రాబాదు విద్యావిషయము (ఇంగ్లీషు) 0-4-0
దేవుడు ఉన్నతనిచుంత ,, 0-4-0
హిందూదేశవిప్లవసమస్యలు గ్రంథకర్త యం యన్ రాయ్ ఉర్దూ 0-8-0

అణా గ్రంథమాల

ప్రచురణములు

హైద్రాబాదు రాజ్యాంగ సంస్కరణలు	0-1-2
ఆంధ్రవీరులు	0-1-2
అణాకథలు	0-1-2
స్వామిదయానందసరస్వతీజీవితము	0-1-2
హిందూరాష్ట్రపతి వినాయక దామోదర్ సావర్కర్ జీవితము	0-1-2
కాంగ్రెసుచరిత్ర రెండు భాగములు	0-2-3
జాగీర్లు	0-1-2
మొగలాయికథలు 2 భాగములు	0-2-4
పండితజవహర్లాల్ నెహ్రూజీవితము	0-1-2
మాలతీగుచ్ఛము	0-1-2
ఎల్లోరా, అజంతా	0-1-2
మణిమేఖల	0-1-2
సోషలిజం	0-1-2
యం యన్ రాయిజీవితము	0-1-2
నాకొడుకు	0-1-2
అనువంశికము వాహకులు	0-1-2
బమ్మెరపోతన	0-1-2
ఖాది 80 పేజీలపుస్తకము	0-1-2

ఆంధ్ర కేసరి గ్రంథమాల

రెండోప్రపంచయుద్ధమా?	0 4-0
రెండవభాగము	0 6-0
తెలుగుపల్లె	0-4-0
స్రవంతి	0-4-0
జిల్లాసభలనియమావళి	0-2-0
కార్మిక ప్రణాళిక	0-1-0
పెండ్యాలసుబ్రహ్మణ్యశాస్త్రి పుస్తకాలు మహాభారతమునుగురించి	
మహాభారతచరిత్ర 350పేజీలు	2-3 0
రామోపాఖ్యానము	1-9-0
నవకథామంజరి	1-4-0
రాజనూయరహస్యము	1-4-0
పరీక్షిత్తు	0-15-0

హైద్రాబాదుబజారుధరలు

౧౯-౧౦-౧౩౫౧ఫ.

కల్దా ౧కి ౧౨౦ సేర్లతూకము ధరలన్నీ ...

దినుసులు	కల్దా ౧కి ధర రూ అ పై
సిడిసాంబర్లు	... నుండి ...వరకు
సంబర్లు	...
తెల్లజొన్నలు	...
రాంసాగర్లు	...
నాపర్రాం	...
,,	...
సర్కారీ	...
,,	...
గోధుమలు	...
బుడుములు	...
జొన్నలు	...
గోధుమలు	...
కిర్పతి	... అన్నిరకము
బర్బీ	... వర్కారివరకు
ఆమ్మకి	...
పోటిమొా	...
ఎర్రగోధుమలు	...
తెల్ల జొన్నలు	...
నిప్పుజొన్నలు	...
శెనగలు	... వరకు
కందులు దొర్రని	...
మినుములు	...
అంకలు	...
సజ్జలు	...
కప్పులు	
శెనగ పప్పు	...
కంది ,,	...
...	...
ఆంక ,,	...
మినుప ,,	...
పెసర ,,	...
బెల్లము	...
ఉప్పు	...
పుల్లింగ్లు	...
నేతి ...	...
కొబ్బరి ...	...

[illegible]

గమనిక:— ధరలు ఈశెలవరకును సరిచూచుకుని తెల్పుచుంటుము. ఆయుతను ఇష్టమైన నారిపాట్లుండిన దానికి పత్రికవారు బాధ్యులుకారు.

ఇప్పుడుంటున్న తెల్లకారడము, కొకరీకారడము, సిమిలీ ప్రాసీడర్ కోడు ఓటినవరించు రెండు విభ్యాసనములను హైద్రాబాదుకాగాసకసభలో ప్రవేశపెట్టుటకు ... యుకు నవాబ్ ... ఉంచదలచి ... హైద్రాబాదు ఆజ్ఞాపించినారు.

అమెరీగారికి రాజేంద్రప్రసాదు, పట్టాభిగారల సమాధానములు

అమెరీగారు భారతదేశమునుగురించిబట్క్రగంథాన్ని వ్రాసివారట, దానికివారు వ్రాసిన ఉపోద్ఘాతములోని వచనాలవల్లలో కాంగ్రెసువారికి చాల ఆగ్రహమును కలిగించినవి–ఇటువంటిసమయములో అవచనములను భారతదేశంలో ప్రకటించుటకరిగాదని అవాయకులు తలచుచున్నారు–ప్రభుత్వమువారు ఖర్చుపెట్టితగ్రంథమును భారతదేశంలో వ్యాపింపచేయకుండుట మంచిదనివారలు తలచుచున్నారు.

రాజేంద్రప్రసాదుగారు హిందూపత్రిక విలేఖతో ఈక్రిందివిధముగా చెప్పినారు–"భారతదేశముయొక్క బ్రిటీషువిధానమునకును బ్రిటీషువారు ప్రకటించుచున్న యుద్ధాశయములకును సంబంధములేదనుఆక్షేపణ బ్రిటీషు ప్రజలకున్నను చాలకష్టము కలిగించినదని ఆమెరీగారనుచున్నారు– ఎన్ని ప్రత్యేకవాదములైనను చేయవచ్చును గాని భారతజాతీయులంట లేవన్యవహారములకు తాను ప్రభువుగా కయున్నదనగట్టి యుద్ధవిషయమును అజాతియొక్క దేశీయవిదేశాంగవ్యవహారములన్నియు ఆమెరీగారివంటి వారిచేజరిపింపబడుచున్నవను గట్టియభిప్రాయమును కాదనజాలరు– ఆమెరీగారు వారిపుడున్న స్థానములోనుండుట సితవాదియగు సర్ తేజ్ బహాదర్ సప్రూగారివంటివారికిమీద మనకున్నకు కష్టముగానున్నది– తియ్యనిమాటలు, పెద్దపెద్దరాజనీతిన్యాయసూత్రములు, దొంగచరిత్ర, క్రూరమైనమిత్రభేదతంత్రసాధనములతో పరిపాలనసాగించుట ఇది స్వాతంత్ర్యమునకు పరితాగములు– ఆస్వాతంత్ర్యమును నిజముగా భారతదేశమునకు నిరాకరించుచున్నారు. ఏదోయొకచిక్కును సృష్టించుటయు దానిపరిష్కరించవలెనను కారణము ఇతరులకంటగట్టి అట్టుపరిష్కరించవలెనను వారలనుఆక్షేపించుటయు చాలనుచితమైనపని ఇట్లు చేయుచున్నంతకాలము ఆదిక్కునుంచిదిక్కులోపడిపోవుచుండును దేశములోమతభేదములు మన్యవిషయములో ఆమెరీగారుచేయుచున్నదని యిదియే–అధికారమును వదలుకొనకుండుటవారికిష్టలేదికాకుగా చెప్పుచున్నారు–

డాక్టర్ పట్టాభిగారు

డాక్టర్ పట్టాభి సీతారామయ్య గారిట్లుచెప్పినారు: "ఆమెరీగారు ఇపుడు తానువ్రాసిన "భారతదేశము–స్వాతంత్ర్యము" అను గ్రంథమునకు వ్రాసినపీఠికలో పూర్వమునున్న సమాచరము లేపినటువ్యాసములలోకంటె ఎక్కువ అవక్రగతి నవలంబించినట్లుఅప్పటికంటెఇపుడు ఎక్కువ గాకయున్నను తాలుదుర్వ్యమున్నారు– వారువంచనముగాచెప్పిసమాధానముతిచ్చిన ఆరోపణలు సరిగా లేచెప్పబడినవి–వాటికి వారిచ్చెడి సమాధానములను పరీక్షించుటకునపని– భారతదేశమునకు బ్రిటిషువిధానమునకును బ్రిటను చెప్పుచున్న యుద్ధాశయములకునుసంబంధములేదని మేమునరలచెప్పుచున్నాము–అట్లాంటికుచార్టరు వాటిని ఎట్టి యుద్ధాశయములనుకూడ బ్రిటను తెలిపియుండలేదు–యుద్ధాశయములను గూర్చియు ఇండియాలోవాటిఅమలునుగూర్చియు భారతదేశపు కాంగ్రెసుఅడుగగా బ్రిటను స్పష్టముగాను నిర్మోహమాటముగాను తామాశయములనుదేనినిర్ణయించియుండలేదని సమాధానమిచ్చెను– ఇది ౧౯౪౧ ఆగ్టోబరు నాటిమాట–అయినను సముద్రముమీద అట్లాంటికుచార్టరును తయారుచేసినపుడు, అదిభారతదేశమునకు వర్తించదనియు, ఎందుకనగా భారతదేశము బ్రిటీషు సామ్రాజ్యముయొక్క అంతరంగిక వ్యవహారములలో చేరదగినదనియు చర్చిల్ గారుస్పష్టముగాచెప్పిరి– అదిచాలదేమోయన్నట్లు ఇంగ్లాండు రష్యాల ఒడంబడికలో రష్యాబ్రిటనుయొక్క అంతరంగికవ్యవహారములలోకిపోరాదనుషరతు ఒకటిచేర్చబడినది–దీనివల్ల బ్రిటనుతాను ఏ స్వాతంత్ర్యముకొఱకును, ప్రజాస్వామిక వ్యవస్థకొఱకును పోరాడుచున్నదో ఆ స్వాతంత్ర్యమును ప్రజాస్వామిక వ్యవస్థను ఇండియాకునిరాకరించుచున్నదనికనపడుచున్నది. అనన్నమరణముపశ్చాత్తాపముతోకడా ఇవ్వుచున్నట్లు బ్రిటను భారతదేశానికి స్వాతంత్ర్యపు ముక్కనిచ్చుచున్నదని మేము ఆక్షేపించుచుండుటలేదు– మరణమాసన్నమైయున్నట్టిస్థితిలో లోలివస్థితిలోగూడ బ్రిటను "తింగులీయార్" అను నాటకములోనిదుష్టునియంతటి ఔదార్యమునైనను చూపలేకపోవుచున్నదనియే మా నిజమైన ఆక్షేపణ—

"భారతదేశమును అరాజకమునుండి రక్షించి శాంతిని,సరాజకవ్యవస్థను, శాసనము ప్రకారము పరిపాలనజరుగునేర్పాటుగుప్రసాదించితిమని ఆమెరీగారనుచున్నారు–భారతదేశము గట్టిఐకమత్యబంధములేనిపలురాజ్యములకూటము గానుండినస్థితిలోనుండి మంచిక్రొత్తగల కేంద్రరాజ్యముల సమాసాదము మారుచుండినపుడు బ్రిటిషువారు భారతదేశముకువచ్చిరని ఆమెరీగారుజ్ఞాపకముంచుకొందురుగాక? అపుడు యూరపుఖండములో రాజ్యములుస్థిరవ్యవస్థలేనివైయుండెను–అప్పటికి జాతీయతయనునదిపుట్టియుండలేదు– ఈఆదర్శముపరిపూర్ణత్వముకెందనందుకు బ్రిటనుయొక్క దురాక్రమణయేకారణము–శాంతిని, సరాజకవ్యవస్థనుకల్పించితిమని ఆమెరీగారనుచున్నారు–భారతదేశములో స్థాపితమైన శాంతిగోరీలోనిశాంతి వంటిదని అత్యసారుల చూపియున్నాము– ఈ శాంతిలో వ్యయముగాఆలోచించి పనిచేయుటకు గాని, తమకు బాధ్యతయున్నదనుబుద్ధితో పనిచేయుటకు గాని అవకాశములేదు

"స్వాతంత్ర్యముతో స్వపరిపాలనను చేసికొనిండనికోరుటచే ఎటువంటి భారతదేశములో అట్టి కోరికను పుట్టించి ఉద్దేశముపొందునట్లుచేయుటకు బ్రిటను తోడునని ఆమెరీగారనుచున్నారు– లోకులు–శబ్దములకాలము బ్రిటనుపై పరిపాలనచేసినపుడుగాని విలియంఅదేశమునుజయించినపుడుగాని ఆస్వాతంత్ర్యస్వపరిపాలనయనునది బ్రిటనుకు తెలిసియుండెనా? ఐర్లండుస్వాతంత్ర్యమునకుఅవర్ధమనియేనా? బ్రిటనుఆదేశముపై రాజ్యాధికారముగలిగియుండినదియు. ఇప్పటికిని ఆదేశమును–చీలికలుగ చేసియుంచుచున్నదియు, స్వాతంత్ర్యకాంక్షవంటిభావములు కొలదిగా ముల్లకలుగుచుండును–ఇంగ్లాండుభారతదేశమునదిమిపెట్టియుండుటహింసయుపులను తరువాత ముసల్మానులనుఅభిమానించుచు ఒకరినొకరువిరోధులుగనుండునట్లుచేయుచు కలహద్వేషములను పెంచినది–భారతదేశమైత్రినిఉంచుకొనగలననిఆమెరీగారలతోనన్నారు–నిజము–బ్రిటను భారతదేశమునువద్యావనముతోవదలిపెట్టిపోవుచో భారతదేశముమైత్రితో నుండగలదు–దీనివల్ల భవిష్యత్తులోకూడమైత్రితో స్థిరముగనుండగలదు– అపుడు భారతదేశములో బాధ్యతాబుద్ధిగలిగినట్టియునిపేక్షలైనట్టియుప్రజల తాత్కాలిక ప్రభుత్వము యేర్పాటుచేసి ప్రజాప్రతినిధిపరిషత్తును సమావేశపరచుటకు అవకాశము లభించగలదు:

"భారతదేశస్వరాజ్యమునకు పునాదిని వేసితిమనిఆమెరీగారనుచున్నారు–ఆపునాదిపై నిర్మాణమును చేయుటకు భారతీయులసహకారముకావలెననుచున్నారు–మాదుఃఖమేమనగా, అపునాదిని సరిగావేసియుండక, దిగవడుచున్న నేలమీదవేసినారు–బ్రిటిషుసామ్రాజ్యము భారతదేశస్వాతంత్ర్యములో బ్రిటనుకు భాగముఉండునట్లుచేసి మరొకపారిశ్రామికముకలిగించగలనని ఎంచుచున్నారు– ఇదియుసాధ్యమే–కాని ఆమెరీసూటప్రకారము భారతదేశపుసంపదను కొల్లగొట్టుటకు ఆంగ్లేయులు అమెరికనులకలిసి ఒకసామ్రాజ్యము నేర్పరచుటవల్లఅదికాజాలదు–వారలుమైత్రితోను సద్భావముతోనుభారతదేశమును భారతీయులకువదలిపెట్టి,మేమువెండరము ఇప్పటికంటెపెద్దదగుసమావేశవ్యవస్థను మేమునేర్పరచునట్లుచేసి, ఆవ్యవస్థ వృద్ధిచెందుచు మానవులందరుకలిసి ఒక్క–పొత్తుగా మెంటులో చేరుదురినమును ప్రపంచమంతయు ఒక్క–సహకారముగనుండునదినమును త్వరలో వచ్చునట్లుచేసినచో ఆమెరీగారు చెప్పినది సార్థకమగును–

దేశదేశాల ఫిలిములు

(౧౯౩౭–౧౯౩౮)

౧౯౩౭ మొదలు ౧౯౩౮వరకు వివిధదేశాలలో తయారుచేయబడిన ఫిలింల్ల సంఖ్యలు, వీటిలో టాకీలు, మూకీలుకూడా చేరియున్నవి.

జపాను ౫౫౫–యునైటెడ్ స్టేట్సు ౫౫౯–ఇండియా ౨౩౫–జర్మనీ ౧౮౫–ఇంగ్లండు ౧౩౦–ఫ్రాన్సు ౧౩౮–రష్యా ౯౦–చైనా ౫౫–చెకోస్లవేకియా ౩౮–ఇటలీ ౨౨–స్వీడన్ ౨౦–మెక్సికో ౨౧–ఫిలిప్పైనులు ౧౯. పోలెండు ౧౭–స్పెయిన్ ౧౫–హాంగ్‌కాంగ్ ౧౫. ఆస్ట్రియా ౧౦–అర్జెంటైనా ౧౦–ఆస్ట్రేలియా ౧౦.

నూటికి తక్కువ తయారుచేసినదేశాలు:–డెన్మార్కు, ఫిన్‌లెండ్, ఈజిప్టు, బెల్జియం, నార్వే నెదర్‌లాండ్సు, బ్రెజిల్, పోర్చుగల్, పెరు, న్యూజిలెండు, టర్కీ, ఈస్టిండీస్.

(ఆంధ్రపత్రిక)

బరోడాసంస్థానపు ఆయవ్యయములు

బరోడాసంస్థానప్రభుత్వపు ౧౯౪౨–౧౯౪౩ సం॥పు ఆయవ్యయముల అంచనా ప్రకారము ఆదాయము రూ. ఇంకా అంచనా వ్యయము ఇందులో రూ. లక్షలు విద్యకు, రూ. లక్షలు వ్యవసాయమునకు రూ. లక్షలు ఆరోగ్య, వైద్యాలకు, రూ. లక్షలు యుద్ధప్రయత్నములకు వివిధ ములకు అంచనాలు వేయబడినవి–వీనికుసాధారణమైన వ్యయములకేటాయించబడియుండెను. కానీ౧౯౪౨–౪౩లో యుద్ధకారణంచేత ఖర్చు హెచ్చునుగనుక, మరింత లిక్విడిటీకి ఏర్పాటుచేయబడినది.

గాంధిమహాత్ముని నిర్ణయము

హిందూమహాసభ ఉపాధ్యక్షుని భయము

అఖిలభారతహిందూమహాసభయొక్క ఉపాధ్యక్షుడగు డాక్టర్ పి. వరదరాజులునాయుడుగారు 'యునైటెడ్‌ప్రెస్సు'వారికి ఈక్రింది అభిప్రాయమునొసగినారు–బ్రిటను భారతదేశమునుండి వెళ్లిపోవలెనని ప్రభుత్వమునుఎదిరింపకోరుటకు గాంధిమహాత్ముడుగావించిననిర్ణయముచాలా భయముకలిగించుచున్నది. రాజకీయవైతదానినిసాధించుటకైతేయుపబడుచున్న ఈకదపటి ఆత్మశక్తి ప్రయోగముయొక్క ఫలితమేమియైనను అదిసమిష్టియత్నమునుటచే ఎంతో అపశ్రుతులుగకలదు– వారిక్రమబద్ధత గాంధిగారు సేవా గ్రామములో స్వాతంత్ర్యములో నుండుటప్పటికంటె ఖైదీగా ఉండునపుడే ఎక్కువభయంకరుడుఉపద్రవకరుడు అగును– ప్రభుత్వమువారు ఈవిషయములో చాలాజాగ్రత్తగానుండుట అవసరము.

సర్ సి. వి. రామన్‌గారికి ఫ్రాంక్లిన్ మెడల్

వాషింగ్టన్ తేదిరా॥ హైదరాబాదు రెసిడెన్సీలో మదరాసుగవర్నరు సర్ ఆర్థర్ హోప్ గారు సర్ సి.వి.రామన్ గారికి ఫ్రాంక్లిన్ మెడల్ (పతకము)ను బహూకరించిరి–

ఈ మెడల్‌ను స్వీకరించుటకు సర్ సి.వి.రామన్ ఆమెరికా సంయుక్తరాష్ట్రములకు వెళ్లగలరని మొట్టమొదట ఉద్దేశించబడియుండెను. కాని యుద్ధమువల్లవారు వెళ్ళలేకపోయిరి– అపుడు వాషింగ్టనులోనుండే బ్రిటిషు రాయబారియగు హాలిఫాక్సుప్రభువుకు ఇవ్వగా అతడు దానిని భారతదేశమునకు పంపించినారు–ఫిలాడెల్ఫియాలోనుండే ఫ్రాంక్లిన్ ఇన్‌స్టిట్యూటువారు సైంటిఫిక్కుగా చేయగలఅత్యున్నతగౌరవము ఈపతకము నర్పించుటయే.

సర్ సి.వి. రామన్ గారు పోయిన ౩౦ఏండ్లలో భారతదేశములోచేసిన వైజ్ఞ్యప్రచారమును, ఉత్తమపరిశోధనలనుగుర్తించి అసంస్థవారు అపతకమును బహూకరించినారు–పోయినకొద్దిసంవత్సరాలలో అల్బర్ట్ ఐన్‌స్టీన్ డాక్టర్ మార్కోని అల్! కాంప్టన్...ఈబహుమానము పొందినారు–

తెలుగుజిల్లాలలో ఖాళీలకు తెలుగువారే

మదరాసురాష్ట్రంలో తెలుగుజిల్లాలలో ప్రభుత్వ ఉద్యోగస్థానములలో గాని, యూనివర్సిటీస్థానములలో గాని ఖాళీలకు బయటనుండి నియమింపబడుట గూర్చి సర్కారుచేయుచుండిరి జిల్లాలకుమార్పు బడి తెలుగువారుమాత్రమే ఉండవలెనను ఇంజనీరింగుసర్వీసులకును విద్యాశాఖాధికారులకు తెలుగువారు కావలెనని తెలుగువారుమాతృభాషగా నుండువారిని అర్థముచేసుకొనలేను.

ఇండియాలో స్టాండర్డుటైము

ఒక గంట ముందుగా నుంచబడును

క్రొత్తఢిల్లీ జూలై ౧౮

రాబోవు సెప్టెంబరు ౧వ తేదీనుండి ఇండియాలో అన్ని రాష్ట్రములలో స్టాండర్డుటైము ఒకగంట ముందుగానుంచుటకు ఉద్దేశింపబడియున్నదని తెలియుచున్నది–ఈమార్పుగూర్చి రాష్ట్రీయప్రభుత్వాలఅభిప్రాయాలను తెలుపకోరుచుఇండియా ప్రభుత్వము వ్రాసియున్నది– ఇండియా అంతటను ఒకే స్టాండర్డుటైముండుట అవసరమని సైనికాధికారులుఅభిప్రాయపడుచున్నట్లును ఈకాలములో విద్యుచ్ఛక్తిఅవసరముగా ఎక్కువభూరున్నకొరకుండునట్లు ఆఫీసువేళలు ఒకగంటముందుగా పెట్టుటకుంచిదనియు తెలుపబడుచున్నది–

న్యూయార్కుప్రాంతంలో శత్రుసైనికులు

గాలిగుమ్మటాలనుండి దిగిరా?

సైనుకేక్ (న్యూయార్కు)సమీపమున శత్రుసైనికుల గాలిగుమ్మటములలో దిగిరనువార్తనిజమపరిశోధింపబడుచున్నదని జూలై ౧౬ తతేదిన న్యూయార్కుడిఫెన్సుకమాండువారు తెలిపిరి–

హడ్సనుదితీరమునందు ఒకఇటాలియను ఉత్సవసందర్భమున ఎగరవేయబడినబెలూనులే. ఆ గుమ్మటములైయుండవచ్చునని సైనుకేక్ లోని జనులనుకొనుచున్నారు–గుమ్మటములు నేలకుచేరినసమయమున బాణాసంచాధ్వని వినబడినదని కొందరన్నారు–గుమ్మటపుసైనికులకొరకు పెదకివారుకొండప్రదేశములో వాగిలములు [వేటకుక్కలను]పంపుచున్నారు.



గ్రామంపై హూర్ల దాడి

సింధురాష్ట్రంలో హైదరాబాదు జిల్లాలో ఖాంబరా గ్రామంపైకి జూలై ౧౭వ తేదిన ౧౦౦ మంది హూర్ బందిపోటు దొంగలు రాగా అక్కడవుండిన దళము మందిపోలీసులు హూర్లపైకి తుపాకులు ప్రేల్చిరి. అంతట దుష్టులైన వారికి జరిగిన పోరాటములో కొంతసేపు జరుగుచుండిరి. ఆసమీపంలో శిబిరంలోనుండిన మిలిటరీవారలు తుపాకుల శబ్దమువిని వచ్చి కొందరు హూర్లను చంపి కొందరిని గాయపరచి, మరికొందరిని పట్టుకొనిరి. అడవిలోకి పారిపోయిన హూర్లను వెంటతరుముకొని కొందరు మిలిటరీవారు పోయిరి.

సింధులో హూరులు దుండగములను అణచుటకై చేసినట్టి శాసనమునకు ప్రకారము పట్టుకొనబడి కోర్టు విచారణ చేయబడుచున్న ౧౦౦ మందిలో ఒకనికి కోర్టువారు ౧౦ సంవత్సరముల కఠినశిక్ష విధించబడెను.

మహాత్ముని వద్ద జోధపూరు రాయబారులు

ద్వారకదాస్ పురోహిత్, మన్‌మోహన్ మాథుర్, కన్హయ్యలాల్ వైద్యా. (జోధ్‌పూర్ రాయబారులు) జూలై ౧౭వ తేదిన గాంధీజీని కలుసుకొని జోధ్‌పూర్ పరిస్థితులను గురించి వారితో సంభాషించినారు. తరువాత రాయబారులు అక్కడనుండి వెళ్ళిపోయినారు.

గర్భనిరోధిని

స్త్రీలకు గర్భం రాకుండా వుండుటకు 1, 2 సంవత్సరములకు రూ. రెం. 3, 4 సంవత్సరములకు రూ 10లు ఎప్పటికి శాశ్వతంగా గర్భం రాకుండుటకు రూ 25 లు. వి. పి. 0-8-0

నపుంసకతైలం

అంగము చిన్నదై నరములు బలహీనతగలిగి స్త్రీసంభోగము చేయలేనివారికి యథాప్రకారము అంగములు బలిష్టముగల్గి తృప్తిదీరునట్లు స్త్రీసౌఖ్యము అనుభవించగలరు. 1 సీసాకు రూ 10. వి. పి. 0-8-0

బంగారు నపుంసక తైలము

యిది పైతైలముకంటె 10 రెట్లు అధికముగా అప్పటికప్పుడు గుణము చూపును. అనేకమంది భార్యలుగలవారు ప్రతిదినము సంభోగించగలశక్తి నిచ్చును. యిందులో హేమము అసలు నేపాళదేశపు కస్తూరి అంబర్ ... కలిపి నది కలియుటచే సీసా రు 25 ... 0

అనేకమంది మహారాజులకు ... వాడుకచేత ప్రసిద్ధిచెందిన అద్భుతతైలం. చిన్నతనములో ముష్టిమైథునం చేసినవారికిది అమృతమువలె పనిచేయును.

మకరధ్వజ రసాయనము

మేహాన్ని కాయకుంచే వీర్యము స్వప్నమై మూత్రములో పోవుచు సంభోగశక్తి ఏమియులేక నిస్సత్తువ కాళ్ళు, నడుముగుంజాటు ఆకలి లేకుండుట మలబద్ధం రాత్రినిద్రపట్టనివారికిది మంచిపని చేయును. ప్రతిదినం సంభోగించుటకు తగినశక్తి అంగమునకు బలము కల్గించును 40 దినములకు రు,20 వి. పి. 0-8-0

సిద్ధమకరధ్వజరసాయనం

ఇందులో పైమందుకంటె 3 భాగములు హెచ్చుగా బంగారంభస్మం, అభ్రకం, వెండి, మంచి ముత్యముల భస్మము కలియుటచే 10 రెట్లు అధికగుణంగల్గి తినుటచే వీర్యము వజ్రమువలె గట్టిపడి ధాతుపుష్టి అంగబలము కల్గి ముసలివారు సహితం అనేకమంది పడుచు భార్యలతో కామసౌఖ్యము తృప్తిదీరునట్లు ప్రతిదినం అనుభవించుటయేగాక సంతానప్రాప్తి గల్గును. 40 దినములమందు రు 40 వి. పి. 0-8-0

క్షయ-ఉబ్బసం

ఈరోజులలో వచ్చెడి దగ్గు, దమ్ము, ఆయాసం పిల్లికూతలు రాత్రినిద్రపట్టనివారికి కె. టోకర్జంటుగా 1 గంటలో తగ్గుటకు అద్భుతమైన గ్యారంటీ మందు 10 రోజులకు 1 సీసా 10 వి. పి. 0-8-0

జ్వరచింతామణి

ఈరోజులలో వచ్చెడి పడిశదగ్గు, వాతజ్వరము అన్నియు 3 గంటలలో తగ్గనిచో రెట్టింపు సొమ్ము వాపసు యిచ్చుటకు గ్యారంటీ. 1 సీసా రు. 2 వి. పి. 0-8-0 పైమందులు ఏవియు అర్ధసీసాలు దొరకవు. జవాబుకు బిళ్ళలు.

డాక్టర్ రత్నంఅండ్ సన్సు మెడికల్ హాల్, 262 బి. మల్లేపేట, హైదరాబాదు (దక్కన్)

నేటి యుద్ధము యొక్క అంతరార్థము

పండిత నెహ్రూగారి వివరణ

జూలై ౧౭వ తేదిన ఢిల్లీలో పత్రికావిలేఖరులతో శ్రీ జవహర్లాల్ గారు ముచ్చటించినపుడు "బ్రిటిషు ప్రభుత్వములో ఆసియాఖండములో దానిస్థానము స్వీకరించుటకు కాంగ్రెసువారు ఏదైనా శాఖ్యత చేసికొని సిద్ధముగనున్నారా" అనిఒక అమెరికను పత్రికావిలేఖరి ప్రశ్నించెను.

అందుకు నెహ్రూగారిట్లు చెప్పినారు;

"సామ్రాజ్యాధికారాన్ని వశపరచేటి ఉత్తము ఒక తాత్కాలిక ప్రభుత్వమును ఏర్పరచుటలో ఎట్టిచిక్కు గానివుండదు.

ఇతరులతో కలసి ఒకసండ తాత్కాలిక ప్రభుత్వనిర్మాణ భారమును భారతీయులే వహించవలెనని నాకోరిక.

ఇండియాలో యేర్పడగల తాత్కాలికప్రభుత్వము ఒక్కటి. అది దేశములోని ప్రధాన పార్టీలన్నియు సంతృప్తిచెంది యేర్పాటుచేయగల మిశ్రమప్రభుత్వము. ఇందులో కాంగ్రెస్ ముస్లింలీగ్ మున్నగు పార్టీలు చేరును.

"ఈయుద్ధము బ్రహ్మాండమైనదే. అయితే ఇంతకన్న బ్రహ్మాండమైన ఒక విప్లవము దీనివెనువెంటనే జరుగుచున్నది. ఈవిప్లవము ఆర్థిక, జాతీయ రంగాలలోను కాలనిలలోను జరుగుచున్నది. యుద్ధము ఆగిపోయినప్పటికిని ఇది ఆగిపోదు. రూజ్వెల్టుగారు ఈవిషయమును కొంతగ్రహించినారు గాని చర్చిల్‌గారికి సమస్యకిది ఎక్కడనట్లు కనపడదు." అని నెహ్రూగారు చెప్పిరి.

భారతదేశభవిష్యత్తు నిర్ణయించు సమయము

మీరటుమహిళా శిబిరానికి పండితనెహ్రూగారి సందేశము

మీరట్‌లో సాగుచున్న సంయుక్తమహిళాశిక్షణాకేంద్రాన్ని ప్రశంసించుచు నెహ్రూగారు శుభ్రసందేశము పంపినారు.

"ఈరాష్ట్రములో స్త్రీలు దేశసేవ నిమిత్తమై ఒకసంస్థక్రిందచేరి తరిఫీదు పొందుచున్నారంటే నాకెంతో ఆనందముగనున్నది. ముందుముందు దేశము క్లిష్టపరిస్థితులను ఎదుర్కొనవలసియున్నది. అప్పుడు స్త్రీలు దేశసేవలో వారిబాధ్యతలను సంపూర్ణముగా నిర్వహించవలెను. ఇప్పుడుకొన్ని నెలలలోనో సంవత్సరాలలోనో మనదేశభవిష్యత్తు నిర్ణయము కానున్నది. కనుక మనమందరము ఎట్టిపరిస్థితులకైనను సిద్ధపడి అవకాశసిద్ధికిమన సర్వశక్తులను వినియోగించి పాటుపడవలెను.

కాంగ్రెసుతీర్మానముపై బ్రిటిష్ వైఖరి

కాంగ్రెసు కార్యసమితిచేసిన తీర్మానముమీద వెటుహాలు వైఖరి యేవిధముగానున్నదో రాయిటరు విలేఖరి వ్రాయుచు యింతమాత్రావ బ్రిటిషు ప్రభుత్వము భారతదేశవిషయములో అనుసరించుచున్న విధానములో మార్పు రావనియు అతీర్మానము లో కోరినట్లు బ్రిటిషుప్రభుత్వము అధికారమును వదలుకొనుటతో దేశములో అల్లరియేర్పడి జపానుదండయాత్రకు దారితీయుటకు అగునవియు తెలిపెను.

కుసుమవ్యాధి, బహిష్టుసమయములలో కల్గుబాధలు, వంధ్యాత్వము, మిథ్యాగర్భము, మరియు యోనివ్యాధులకు చాలా ఉపయుక్తమైనది

"సుందరీ సంజీవని"

(ఏనుగుమార్కు)

వెల 1 సీసా రు 1-0-0 3 సీసాలు రు 2-10-0

శుక్లనష్టము, స్వప్నస్థలనము, పటుత్వము తగ్గుట నరముల బలహీనత, సాధారణ బలహీనత వగైరాలకు ఉత్తమమైనది

"మకరధ్వజవటి" (బంగారుతో)

80 మాత్రల సీసా వెల 3-0-0

ఉంఝాఫార్మసి

గాంధిరోడ్, అహమదాబాద్, బొంబాయి, 2, పూనాసిటీ మరియు ఉంఝా

బి. ప్రాణజీవన్ వ్యాస్ అండుకో, సికింద్రాబాద్ నిజామాబాదు, వరంగల్

అన్నిచోట్ల ఏజంట్లు ఏర్పాటుకావలెను

ఏజన్సీలు షరతులు, కేటలాగుకొరకు వ్రాయుడు.

"మామిత్రులుగా నుండండి...

మీ యింట్లో ప్రవేశించు వరకు!"

జపానువారి "మిత్రత్వము" యుద్ధముచేయుటలో అదొక క్రొత్తపద్ధతి. జపానువారు మనల నుద్ధరించుటకు హిందూ దేశమువచ్చుచున్నారని ఎన్నటికి తలంచకుడు. యుద్ధముచేయుటలో వారికొక నూతన పద్ధతికలదు. దానిని మనము త్వరలో గ్రహించి జాగ్రత పడవలయును. వారి తేనెలొలుకు మాటలు, రేడియోద్వారా వాగ్దానములు, మనమధ్య కలసి మెలసి వారిఏజెంట్లు పుట్టించెడి పుకారులు—వీటి యన్నిటికి ఒక్కటే వుద్దేశ్యము కలదు—మనలను మోసపుచ్చి, బలహీనులంచేసి, వారియుద్ధభటులకు అహ్వానము పొందుటకై నియమింపబడినవి.

కాని మనదేశములో స్వాగతమునకు బదులు జపానువారికి మృత్యువు ఎదురగును. విమానదళములు, తుపాకులు, యుద్ధభటులు, వారిని యెదుర్కొనుటకై కాచుకొనియున్నారు. మన గ్రామస్తులుకూడా వారికి చేతనైన ఉపాయముతో వారిని అపును. మీరు వెనుకనుండి సహాయము చేయుటకు సిద్ధముగ నున్నారా? మన 38 కోట్ల ప్రజలు కలిసి శక్తిసామర్థ్యముల నుపయోగింప సంసిద్ధులై నిపుణతతో యుద్ధము చేసినయెడల మనకెన్నటికి పరాజయము కలుగదు కనుక నేడే మేల్కొనుడు.

చైనాను మరువకుడు!

"స్వాతంత్ర్యము" అనుపేర జపానువారు చైనాదేశములో చేసిన దురంతములను స్మృతికి తెచ్చుకొనుడు. చైనావారు జపానీయుల నిప్పటికి ఐదు సంవత్సరములనుంచి ఎదుర్కొనుచున్నారు. చైనావారిచ్చిన జవాబిది. చైనాయుద్ధదళముల వెనుక వారి స్త్రీలు సురక్షితముగాను, ధైర్యముగాను నుండి వారిదేశమున క్రొత్త చరిత్రను యేర్పరచుచున్నారు.

జపానువారి నెదుర్కొనుటకై హిందూదేశపు యుద్ధదళమును తయారు చేయుడు

చందా వివరాలు
సంవత్సరము చందా ౭ హాలీ రూపాయిలు
ఆరునెలలకు ,, ౩-౧౦-౦ ,,
బ్రిటిషిండియాలో సం॥ చందా ౬ కల్దారు
విడిప్రతిక ౦-౧-౨
పాతపత్రిక వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక
Golkonda Patrika

Volu 17 — No 23 | Published on every Monday and Thursday — Hyderabad Dn. '23—7—194[illegible]

నిజాం ప్రభుత్వ ఆదాయశాఖమంత్రి

గ్రిగ్సన్ గారు గరవహారేవర్ శాఖ ప్రొమ్మక కొదంగాబాదులో నగరపరిశుద్ధిని పరీక్షించి పిమ్మట ఈయంత్రము హైదరాబాదుకు విచ్చేసిరి-

... ...

హైదరాబాదు ముఖ్యమంత్రియగు నుఖాంజకాజ్మద్ గారు [illegible] నుండి హైదరాబాదుకు విచ్చేసిరి-

... ...

సికింద్రాబాదులోని హైదర్ బస్తీలో ... [illegible] అందులో ఇద్దరు స్త్రీలుండిరి- ... [illegible]

... ...

శ్రీ శ్రీనివాసరావుశర్మగారిని గురించి [illegible] ... చర్చితమునుగురించి మాట్లాడిరి.

శ్రీ శ్రీనివాసరావుగారు హిందూముస్లిం ... [illegible] ... ఉపన్యాసము ప్రశంసించిరి.

[illegible] ... తీర్మానము ఆమోదించబడెను.

... ...

[illegible] ... మాసభ మున్న గుమారలుండిరి-

... ...

[illegible] ... తెలియుచున్నది-

... ...

ప్రభుత్వమువారేర్పాటుచేసియున్న ... [illegible] ... హైదరాబాదునగర ... [illegible] ... విచారణ జరుగుచున్నది-

... ...

[illegible] నిజాం ప్రభుత్వమువారు యుద్ధ సహాయమున కలిగెడి ... [illegible] ... ఇండియా ప్రభుత్వమువా రేర్పాటుచేసి ... [illegible] పత్రిక తెలియుచున్నది.

... ...

హైదరాబాదుసంస్థానమందు ధరలకంట్రోలు అధికారియగు [illegible] గారు మదరాసు ప్రభుత్వంవారు మదరాసు రాష్ట్రమునుండి నిజాం రాష్ట్రములో [illegible] ... విరోధములనుగూర్చి మదరాసు ప్రభుత్వమువారితో సంభాషించుటకై మదరాసు పోయినారు-

... ...

హైదరాబాదు అంజుమన్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ సంఘముయొక్క కేంద్రసంఘముయొక్క కార్యసమితి జూలై ౧౯తేదిన నవాబు బహదర్ యార్ జంగుగారి అధ్యక్షతనజరిగినది- ఈసంఘముయొక్క గుల్బర్గా శాఖాసభ్యులలో కొందరు రాజీనామాలిచ్చుటవల్లను ఆశాఖ అధ్యక్షుడగు అబ్దుల్ కరీంగారియందు విశ్వాసములేదను తీర్మానమును తెచ్చుటవల్లను కలిగినపరిస్థితిమున్నగు విషయాలు చర్చించబడెను

... ...

నైజాం రైల్వే వారు 'మెకో సైజాయాగితుకు' చేయుచున్న క్రొత్తరైలుబోటుకు బిరాదయూరా జాగారు పేర అజంజాహి రైలు, అనిపేరు పెట్టినారు-

... ...

నిజాంరాష్ట్రములోనుండి జొన్నలను బయటికి పంపించరాదని ప్రభుత్వమువారునిషేధించినట్లు కనిపించుచున్నది-

... ...

నిఖిలభారతాయుర్వేదవిద్యాపీఠము (లాహోరు)

౧౯౪౪-మార్చిప్రిలిమినరీ పరీక్షాఫలితములు కేంద్రము-హైదరాబాదు

ఉత్తీర్ణులు		శ్రేణి
౧౧౦౫	[illegible]	౩
౧౧౭౬	బిహారిలాల్ గులాబ్ చంద్	౨
౧౧౦౭	[illegible] పాండ్యగోవిందరావు	౩

కొన్నిటియందుఉత్తీర్ణులు విషయములు

		నెంబరు
౧౧౦౧	డి-వేదాంతిస్వామి	౨-౪-౫-౯
౧౧౦౩	సి-అన్నపూర్ణాబాయి	౧-౪-౫-౬-౩-౯
౧౧౦౪	[illegible]	౧-౩-౪-౫-౬-౯
౧౧౦౩	[illegible]	౧-౩-౪-౬-౩-౭-౯

ఫీజుపంపి పరీక్షకురానివారలు

౧౧౦౦	గంధం మాణిక్యరావు
౧౧౦౨	[illegible] రామశర్మ

ఇట్లు,
ప్రిన్సిపాలు
నిజాంరాష్ట్రఆంధ్రఆయుర్వేద కళాశాల
సుల్తానుబజారు, హైదరాబాదు [ద]

శ్రీ సావిత్రీకన్యా పాఠశాల

హైదరాబాదునగరంలో [illegible]గంజిలో ౧౦తవ తేదిను నాడు శ్రీసావిత్రీ కన్యాపాఠశాల ఆవిష్కరణోత్సవము రాజాబహద్దరు వెంకటరామారెడ్డిగారి అధ్యక్షతలో జరిగెను-ఈపాఠశాల [illegible] నిజాంప్రభువు గారి జన్మదినోత్సవమున ప్రభువు గారిజ్ఞాపకార్థమై స్థాపించబడినదనిఇంత కముపూర్వే తెలియజేయబడియుండెను. ఈసభలో శ్రీజ్ఞానకుమారి, సీతాకుమారి, విశ్వనాథశాస్త్రి రామకిషన్ రావు (వకీలు)మరియు కిష్టస్వామి ముదిరాజు గారలు "స్త్రీవిద్య" నుగురించి ఉపన్యసించిరి-శ్రీపండిత బన్సీలాల్ గారిభజనలుకూడా జరిగెను-తరువాత రాజబహద్దరుగారు అధ్యక్షోపన్యాసమునుఇచ్చిరి- పాఠశాలస్థాపన జరిగినతరువాత రాజబహద్దరుగారు పుస్తకములు, పలకలు మిఠాయిలు బాలికలకుపంచిపెట్టిరి-

సభకుదాదాపు ఒకవెయ్యిమంది వచ్చియుండిరి-అందులో ముఖ్యమైనవారు పండితపాండురంగరావుజోషీ, పండితగణపతిరావు, పండితరామచంద్రరావు అంకితా గారలు ఈసమయములో సేటురాధాకిషన్ జీసాహు గారు పాఠశాలకొరకు కావలసిన ఎక్కువఖర్చు భరించుటకు ఒప్పుకొనిరి-

సేటు మున్నాలాల్ సాహు గారు ఒకపర్యాయము ౧౦౦రూపాయలు దానమిచ్చిరి-మరియు సేటుసత్యనారాయణగారు కూడా ఉదారముగా విరాళమునిచ్చుటకు ఒప్పుకొనిరి- సభ సరిగా ౧౧-౩౦కు ముగిసెను-

కాంగ్రెసు సభ్యులు యుద్ధ సహాయము

మహాత్ముని సమాధానము

అహమ్మదాబాద్ జూలై ౧౯

"కాంగ్రెసుకమిటీ మెంబర్లుయుద్ధసప్లయికాంట్రాక్టు మున్నగు వానినిస్వీకరింపవచ్చునా?" అనుప్రశ్నకు గాంధీగారు నేటి హరిజన్ లో ఇట్లు వ్రాసిరి-

"ఈవిషయము కాంగ్రెసు కార్యసమితివారే తీర్పవలెను- కానికాంగ్రెసుసభ్యులట్టి కంట్రాక్టులను స్వీకరింపరాదనియే నా అభిప్రాయము."

"నేను మంచమెక్కితే ఉద్యమం భగ్నంకాదు"

"గాంధీగారు జబ్బువారైతే, వారుప్రారంభింపదలచిన ఉద్యమముకూడ పండుకొనవలసినదేనా?" అనియిటీవల బ్రిటిషు బ్రాడ్ కాస్టు రేడియోలో ప్రశ్నింపబడినట్లు ఒకరుగాంధీగారికి తెలియజేసిరట. దానిపై గాంధీమహాత్ములు జూలై ౧౯ 'హరిజన్' పత్రికలో ఇట్లుసమాధానమిచ్చెను.

"నేనుఅంతటి అనారోగ్య పరిస్థితిలోనున్నట్లునన్ను పరీక్షించిన డాక్టర్లు అనియుండలేదు- నేనుకొంత అలసియుంటినని మాత్రము చెప్పియుండెను- అందువలన నేనుగడచినవారముపాటు తీరికలేకమున కొంతవిశ్రాంతిని పొందు విని అనిన చెప్పెను- విశ్రాంతిగై కొనుటకై నేనువిశ్వప్రయత్నము చేయుచున్నాను- అయినను ఒక్కొక్కప్పుడు నాధర్మ నిర్వహణమునకై గాని [illegible] ... ఆశేరంతరంగగాని నాకావిశ్రాంతిఅవశ్యమగుటలేదు ముఖ్యముగనదేమనగా మానవునకు యుక్తాయుక్తవివేకము నశించినంతవరకు అహింసాత్మకమగుఏయుద్యమమునుగాని నడిపించుటకుశరీరదార్ఢ్యము ఆటంకము కానేరదు-మన ఆత్మప్రబోధమునకుభగవంతునిద్వారా కలుగవలెను-అహింసాత్మకమగు జీవితచర్యలో కట్టివేయ్యకముందవలెను-భగవంతుడే మనలను ప్రేరేపించువాడుచేయించుచున్నాడను అప్రతిహతవిశ్వాసము ఉండవలెను-అహింసా ధర్మనిరతునకు ఆరోగ్యముగాని శరీరారోగ్యముగాని కలిగియుండుట కూడఅతని ఆత్మశక్తిలోనొకలోపముగ నేనుభావించుచున్నాను- నేచేసినసత్యపరిశోధనమంతయు నసివి యీయను గ్రహించిరి- నిర్మలమనస్సు నిర్మలదేహమంత ఉండును- నేనువాంఛించుచున్న పరిపూర్ణత్వము నాకింకను అభ్యసముగానేయున్నది

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Dn. Editor S. Prathapa Reddy B. A. B. L.